కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 24, ఫిబ్రవరి 2025 16 పేజీలు

## పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



2లో.. కలెక్టర్ పమేలా సత్పతి



2 లో..

# నకిలీ లీలలు

- రెండు అక్షరాల తేడాతో నాణ్యత లేని ఉత్పత్తుల తయారీ
- కొన్ని షాపులలో తేదీ గడిచిపోయిన వస్తువుల విక్రయాలు
- ఐఎస్ఐ బ్రాండ్స్ అంటూ మోసాలు
- నిత్యవసర వస్తువులు , మెడిసిన్, దుస్తువుల ప్రతి ఒక్కటే నకిలి ఉత్పత్తుల విక్రయాలు
- మోసపోతు, ఆర్థికంగా నష్టపోతున్న వైనం
- అనారోగ్యం పాలు అవుతున్న వినియోగదారులు
- తనిఖీలు చేయని ఫుడ్ సేఫ్టీ అధికారులు



**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త :** ప్రభుత్వాలు కల్తీ ఉత్పత్తులు తయారు చేయవద్దని, కల్తీ వస్తువులు విక్రయాలు చేయవద్దని అనేక మార్లు చెప్పినప్పటికీ కొన్ని కంపెనీలు ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నకిలీ ఉత్పత్తులు తయారు చేయడంతోపాటు అధిక రేట్లకు విక్రయాలు చేయడం వినియోగదారులు ఆ వస్తువులు  కొనుగోలు చేస్తూ తీవ్రంగా మోసపోతూ అనారోగ్యాల పాలవడమే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు. మార్కెట్లో రెండు అక్షరాల తేడాతో అదే పేరుతో ఉన్న నకిలీ ఉత్పత్తులు  మార్కెట్లోకి అనేకంగా వస్తున్నాయి  కాగా కొన్ని బ్రాండ్ల పేర్లు చెబితే చాలు, కళ్లు మూసుకుని కొనేయొచ్చు అనిపిస్తుంది. అంత నాణ్యతను పాటిస్తుంటాయి ఆ కంపెనీలు. తినే ఆహార పదార్థాలు, వేసుకునే దుస్తులు, బిస్కెట్లు, నూనెలు, మెడిసిన్, చెప్పులు, నిత్యజీవితంలో వాడుకునే ప్రతి వస్తువు ప్రతిదీ నాణ్యత లేకుండానే అనేక ఉత్పత్తులను తయారు చేస్తున్నారు.  అందుకు తగ్గట్టే ధర కూడా ఎక్కువ ఉంటుంది. ఇక వాటిని వినియోగిస్తే ఉండే సౌకర్యం సాదాసీదా వాటికి ఉండదు.



2 లో..

## శివరాత్రి జాతరకు ముస్తాబైన
# రాజన్న ఆలయం

- 1.75కోట్లతో జాతర ఏర్పాట్లు
- 4లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- భక్తుల కోసం ప్రసాదాలు సిద్ధం
- దీపాల కాంతుల్లో వెలుగులీనుతున్న రాజరాజేశ్వర స్వామి ఆలయం

**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబయింది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో దీపాల కాంతుల్లో రాజన్న ఆలయం వెలుగులీనుతుంది. ఈ నెల 24, 25, 26 తేదీల్లో మూడు రోజుల పాటు మహా శివరాత్రి జాతర మహోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. జాతర ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు దాదాపు 4లక్షలకు పైగా వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శివరాత్రి జాతర ఉత్సవాలను 1.75కోట్లతో ఏర్పాట్లు దాదాపుగా పూర్తికావస్తున్నాయి.

## విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి

- సమస్యలపై అవగాహన ఉన్న అభ్యర్థి నరేందర్ రెడ్డి
- జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రచారం



8లో..

## విద్యార్థులు ఉన్నత స్థాయికి
# చేరుకోవాలి

- మంథని గురుకుల పాఠశాలలో విద్యార్థులతో బస చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు పూర్తిస్థాయిలో గురుకుల పాఠశాలలను సద్విని చేసుకోవాలని అదేవిధంగా గురు కులాల్లో మంజూరైన పనులను వేగవంతంగా అధికారులు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో శనివారం రాత్రి చేసిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



16లో..

# నకి లీలలు

మొదటి పేజి తరువాయి..

వినియోగదారులకు తమ మీద ఉండే నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ ఆ కంపెనీల వ్యాపారం మూడు పువ్వులూ ఆరుకాయలూ అన్నట్లుగా సాగిస్తున్నారు. కాబట్టి, ఆయా బ్రాండ్లు కూడా ఏళ్లు గడిచినా నాణ్యతలో తేడా రాకుండా జాగ్ర త్తపడుతుంటాయి. అందుకే, వినియోగదారులు తమకిష్టమైన బ్రాండ్వి కనిపిస్తే ఏమీ ఏమి ఆలోచించకుండానే కొనుగోలు చేస్తారు.

వినియోగదారులు దుకాణదారుడు పై ఉన్న నమ్మకంతో ఆలోచించకుండా కొనేస్తుంటారు. నకిలీ అని గుర్తించడం కష్టమే. అలాగే డక్కి డేవ్, లేస్కి లెగ్స్, అడిడాసికి అబిబాస్ అనీ ఒకేలా పలికే అక్షరాన్ని పేరులో చేర్చి అమ్మేస్తున్నారు నకిలీ ఉత్పత్తుల తయారీ దారులు. ఫొటోల్లో కనిపించేవన్నీ అవే. పనిగట్టుకుని చెబితేగానీ ఆ పేర్లలో మార్పులున్నాయని గుర్తించలేకపోవడం ఈ తరహా నకిలీ ఉత్పత్తుల ప్రత్యేకత. ప్యాకింగ్ కూడా అసలు బ్రాండికి ప్రింట్ తీసినట్లే ఉంటుంది మరి. చదువు వచ్చినవాళ్లే వీటిని గుర్తించకుండా ఉంటే ఇక, చదువురాని వాళ్ల సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దుస్తులూ, షూ, బ్యాగుల తరహా ఫ్యాషన్ ఉత్పత్తుల్ని అమ్మే అడిడాస్, ప్యుమా, నైకి... లాంటి కంపెనీలకూ నకిలీవి కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. అంతేకాకుండా గోధుమపిండి చక్కెర బిస్కెట్లు నూనెలు ఛాయా పత్తి కిరాణా సామాగ్రి పూజా సామాగ్రి బట్టలు చెప్పులు మెడిసిన్, ప్రతి ఉత్పత్తి ఒకటి నుండి నాలుగు రకాలు తయారు చేయడమే కాకుండా ఒకటి రెండు పేర్లు తేడాతో నాణ్యత లేకుండా రసాయనాలతో కంపెనీలు ఉత్పత్తులు తయారుచేసి విక్రయాలు చేస్తుండడంతో తక్కువ రేట్లకు కొనుగోలు చేసి అసలు బ్రాండ్ వాస్తులు ఇవేనంటూ దుకాణదారులు విక్రయాలు చేస్తుండడంతో వినియోగదారులు అనారోగ్యం పాలు కావడం ఆర్థికంగా నష్టపోతు మోసపోతున్నామని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటివాటిలో పేరులో నైనా తేడా ఉంటుంది. కానీ కొన్నిటిలో పేరునీ ప్యాకింగ్ మొత్తంగా కాపీ కొట్టి నకిలీవాటిని తీసుకొస్తున్నారు. ఈ తరహా వాటిలో ఎలక్ట్రానిక్ పరికరాల దగ్గర్నుంచి ఔషధాల వరకూ ఎన్నో వస్తున్నాయి. గత రెండు దశాబ్దాల్లో ఈ నకిలీ ఉత్పత్తుల అమ్మకం 100 శాతం పెరిగిందంటేనే వాటి జోరు అర్థం చేసుకోవచ్చు. కాబట్టి, కా స్తదుస్తులూ చెప్పుల్లాంటివే కాదు, చాక్లెట్లూ, సబ్బులూ, డిటర్జెంట్లూ, టూత్ పేస్టులూ, బిస్కెట్లు, మినరల్ వాటర్ బాటిళ్లూ... ఇలా రకరకాల ఉత్పత్తులకు పేరు న్నబ్రాండ్లు ఎన్నో ఉన్నాయి. దేన్నైనా ఒకసారి వాడినప్పుడు బాగుంటే తర్వాత నుంచీ ఆ కంపెనీ ఉత్పత్తుల్నే కొనుక్కుంటాం. కాబట్టే, ఖిబ్రాండ్ ఇమేజ్ఖి అన్నది వినియోగదారులు కొనుగోళ్లూ అమ్మకాల్లో కీలకం. ఈ కారణం తోనే ప్రతి కంపెనీ తమ ప్యాకింగ్లనూ వాటిమీద కనిపించే పేర్లనూ ఇతర సం స్థలకు భిన్నంగా చూడగానే వినియోగదారులు గుర్తించేలా తయారుచేస్తుంటాయి. అందుకే, చదువురాని వాళ్లు కూడా ప్యాకింగ్ చూడగానే అది ఫలానా బ్రాండ్ అని గుర్తుపట్టేసి కొనేస్తుంటారు. అదే ఇప్పుడు నకిలీ ఉత్పత్తుల్ని తయారుచేసి అమ్మేవాళ్లకి మంచి అవకాశంగా మారింది. అచ్చుగుద్దినట్లు అలాగే... చాలామంది కోల్గేట్ పేస్టు వాడతారు. దాని స్పెల్లింగూ తెలిసే ఉంటుంది. కానీ ఒకేఒక్క అక్షరం తేడాతో అచ్చం అదే ప్యాకింగ్తో కోల్గేట్ పేస్ట్ వస్తే పట్టి చూస్తే కానీ అది అది నకిలీ కాల్ చేయటానికి వినియోగదారులకు తెలియదు.

ఇలా అనేకంగా ఉత్పత్తులు తయారు చేయడం దొంగచాటుగా విక్రయాలు చేయడం దుకాణదారులు సూపర్ మార్కెట్ తదితర షాపుల నిర్వాహకులు దుకాణాలకు వచ్చే వినియోగదారుల ను బట్టి చదువుకున్న వారికి ఒక రకం చదువుకోలేని వారికి ఒక రకం నకిలీ ఉత్పత్తులను అందజేసి డబ్బులు దండుకుంటున్నారు. ఇలా ప్రతి వస్తువు మకిలి వస్తువులు అనేకంగా ఉండడంతో వినియోగదారులు తెలియక విక్రయాలు చేస్తూ అనారోగ్యం పాలు కావడమే కాకుండా ఆర్థికంగా హస్తంతపాటు మోసపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నకిలీ ఉత్పత్తులు జగిత్యాల పట్టణంతో పాటు మెట్పల్లి రాయికల్ కోరుట్ల ధర్మపురి మున్సిపాలిటీ తో పాటు అనేక మండలాలలో విక్రయాలు జరుపుతున్నారు. కొన్ని ప్రాంతాలలో నకిలీ ఉత్పత్తులు విక్రయాలు, తేదీ గడిచిపోయిన వస్తువుల విక్రయాలు, జరుగుతున్నాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ సమాచారమిచ్చినప్పటికీ ఫోను లిఫ్ట్ చేయడం లేదని తనిఖీలు చేయడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు.

అంతేకాకుండా నాణ్యత లేకుండా హోటళ్లలో, ఉడిపి హోటల్లో, చైనీస్ ఫుడ్ సెంటర్లలో, బిర్యాని సెంటర్లలో, నాణ్యత లేకుండా ఆహార పదార్థాలు తయారు చేయడం అందులో శుభ్రత పాటించకుండా పురుగులు బొద్దింకలు ఇనుప తీగల తో పాటు అనేక అశుభ్రమైన వస్తువులు ఆహార పదార్థాలలోకి రావడం దుర్వాసన రావడం ఇలాంటి వాటిపై అధికారులకు సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నకిలీ ఉత్పత్తులను నివారించడంతోపాటు వాటి విక్రయాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాణ్యతలేని ఉత్పత్తులతో ఆర్థిక నష్టం అనారోగ్యం పాలు కావడం జరుగుతుందని అంతేకాకుండా హోటల్లో ఉడిపి హోటల్లో చైనీస్ ఫుడ్ సెంటర్లు బిర్యాని సెంటర్లలో నాణ్యత పాటించడంతోపాటు శుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

## పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి





**కరీంనగర్,ప్రభాతవార్త:**
పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ కేంద్రంలో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను ఆదివారం కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసలిటేషన్ సెంటర్ ఈనెల 24 వరకు ఓటు వేయాలని సూచించారు. వోటింగ్ పూర్తి ఐయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను డీఆర్డీఓ, నోడల్ ఆఫీసర్ శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ డీడీ శ్రీనివాసరావు, యాదగిరి, అధికారులు ఉన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. అధికారులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.

# శివరాత్రి జాతరకు ముస్తాబైన రాజన్న ఆలయం



మొదటి పేజి తరువాయి..

ఆలయ గుడి చెరువు ఖాళీ స్థలంలో శివార్చన, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇప్పటికే ఆలయంలో జాతర ఏర్పాట్లు చకచక కొనసాగుతున్నాయి. వేములవాడకు చేరుకునే ఐదు ప్రధాన రహదారుల్లో భక్తులకు స్వాగతం పలికేందుకు భారీ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.

**స్థల పురాణం ఇది...**

శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో లింగరూపుడై గర్భగుడిలో భక్తులకు దర్శనమిస్తారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన అనేక పురాతన గాధలు ఉన్నాయి. పూర్వం నారద మహా ముని భూలోకంలో సంచరిస్తూ బాధ పడుతున్న జనాన్ని చూసి వారికి విముక్తి కలిగించేందుకు పరమ శివుడిని వేడుకోగా, స్వామి కాశీలో శివుడు ఉద్భవించినట్లు చెబుతుంటారు. అక్కడ శివుడు సంతృప్తి చెంది లేక వేములవాడ చేరుకున్నాడని శివుడి వెంట భాస్కరుడు వచ్చాడని ప్రతీతి. అందుకే ఈ క్షేత్రాన్ని భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా పిలుస్తారు.

**ఆలయ చారిత్రక విశిష్టత...**

వేములవాడను రాజధానిగా చేరుకొని క్రీస్తు శకం 750 నుంచి తమిళనాడు 973 వరకు చాళుక్య రాజులు పరిపాలన చేశారని, చారిత్రక ఆధారాలు ఉండగా, పూర్వ శాతవాహనులు పరిపాలించిన ఆధారాలు ఉన్నట్లు చెబుతుంటారు. అయితే శాతవాహుల కాలం నాటికే వేములవాడలో జైనులు, బౌద్ధులు ఆచార వ్యవహారాలు తెలిపే విగ్రహాలు అనేకం నేటికీ ఉన్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంతకు చేరుకోవడానికి హైదరాబాద్ నుంచి 160 కిలోమీటర్లు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి 32 కిలోమీటర్లు రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుంచి ప్రతి గంటకు ఒక బస్సు, కరీంనగర్ నుంచి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఉంటుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడలో ప్రత్యేక బస్టాండ్లను ఏర్పాటు చేయనున్నారు. ఏ రోడ్డు నుంచి వచ్చే వారికి ఆ రూట్లోనే బస్టాండ్ నిర్మాణాలు చేయనున్నారు. దాదాపు 600 బస్సులను ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారు. టూరిజం ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నారు.



**ఆలయంలో కోడే మొక్కుకు ప్రత్యేక విశిష్టత...**

వేములవాడ రాజన్న ఆలయంలో కోడే మొక్కుకు ప్రత్యేక విశిష్టత ఉంది. సంతానం లేని దంపతులు ఈ ఆలయంలో పిల్లలు పుడితే కోడే మొక్కు చెల్లించుకుంటామని మొక్కుకుంటున్నారు. స్వామివారిని వేడుకున్న వారికి సంతానం కలిగినచో వేములవాడ చేరుకొని కోడె మొక్కులు చెల్లించుకుంటారు. పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకునే భక్తుల సంఖ్య అధికంగానే ఉంటుంది. దేశంలో ఎక్కడా లేని కోడే మొక్కు వేములవాడలో ఉండటం కోడే మొక్కు ప్రత్యేకత సంతరించుకుంటుంది.

**ధర్మగుండం ప్రత్యేకత...**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని ధర్మ గుండానికి ప్రత్యేకత ఉంది. నరేంద్ర మహారాజు కుష్టు వ్యాధితో బాధ పడుతుండగా, ఈ క్షేత్రాన్ని సందర్శించి ధర్మ గుండంలో స్నానమాచరించడంతో కుష్ట వ్యాధి నయం అయినట్లు స్థల పురాణం చెబుతోంది. దీర్ఘకాలిక చర్మ వ్యాధులతో బాధ పడే వారు ధర్మగుండంలో స్నానాలు చేస్తే వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**అనుబంధ ఆలయాలు**

శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి అనుబంధంగా పలు దేవాలయాలు ఉన్నాయి. శ్రీ బీమేశ్వర స్వామి, బద్ది పోచమ్మ, నగరేశ్వర ఆలయం, కేదారేశ్వర, వేణుగోపాల స్వామి ఆలయం, నాంపల్లి లక్ష్మి నరసింహ స్వామి, ఆగ్రహారం, ఆంజనేయ స్వామి అనుబంధ దేవాలయాలు ఉన్నాయి. రాజన్నను దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాల్లో పూజలు చేస్తారు.

**500లకు పైగా అద్దె గదులు...**

రాజన్న ఆలయానికి సంబంధించి దాదాపు 500కు పైగా అద్దె గదులు ఉన్నాయి. ఈ వసతి గదుల్లో జాతర ఏర్పాట్ల కోసం వచ్చిన అధికారులు సిబ్బందికి కేటాయిస్తారు. దీంతో భక్తులు ప్రైవేట్ లాడ్జీలను ఆశ్రయిస్తారు. ఇదే అదునుగా చేసుకొని ప్రైవేట్ లాడ్జ్ నిర్వహకులు ఒక్కో గదికి 500 నుంచి మొదలు కొని ఐదు వేల వరకు వసూలు చేస్తుంటారు. నిరుపేద భక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలువ బందులో కిందనే వంట వార్పు చేసుకొని మొక్కులు చెల్లించుకుంటారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నెల 10 నుంచి ప్రారంభమైన జాతర ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు భక్తులకు నిరంతర దర్శనాలను కల్పిస్తారు. ఈ జాతరలో ఉచిత, స్పెషల్ దర్శనాలు ఉంటాయి. జాతర సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ఆలయంలో పూజా కార్యక్రమాల వివరాలు**

25వ తేదీ మంగళవారం రోజున రాత్రి 9గంటలకు నిషి పూజ, తర్వాత భక్తులకు నిరంతర లఘు దర్శనం, కోడె మొక్కులు కొనసాగుతాయి. 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి పర్వదినం రోజున ఉదయం 12గంటల నుంచి 3 గంటల వరకు పట్టణ ప్రజలకు సర్వదర్శనం కల్పిస్తారు. ఉదయం 3గంటల 30 నిమిషాల నుంచి 4గంటల వరకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాలు, 4గంటల నుంచి 4:25 నిమిషాల వరకు సుప్రభాతం, 4.25 నిమిషాల నుంచి 6గంటల వరకు ప్రాతఃకాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, ఉదయం 7గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమరణ, ఉదయం 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు అందించే కార్యక్రమం, సాయంత్రం 4గంటలకు శివ దీక్ష స్వాములకు దర్శనం, సాయంత్రం 6గంటల 5 నిమిషాలకు స్వామివారి కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన, రాత్రి 11:35నిమిషాలకు లింగోద్భవ కాలం నందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించబడును. మహాశివరాత్రి జాతరకు 2వేల మందిపోలీసులతో భద్రతా చర్యలు చేపట్టనున్నారు. జాతర సమయంలో వేములవాడ పూర్తిగా సిసి కెమరాల నిఘా నీడలో ఉంటుంది. ఎలాంటి సంఘటన జరిగినా క్షణాల్లో పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకునే వీలుంటుంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

## కొమిరెడ్డి కరంచంద్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మెట్పల్లిలోని ఆయన నివాస పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, అలాగే ఈ రాష్ట్రంలో 14 సంవత్సరాలుగా గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు నోచుకోకుండా ఆగిపోయిన ప్రక్రియను సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసి గ్రూప్ వన్ రిక్రూట్మెంట్ జరుపుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమమైన సివిల్ సర్వీస్ పరీక్షలలో క్వాలిఫై అయిన ఇరవై ఒక్క మంది విద్యార్థుల కు సీఎం రేవంత్ రెడ్డి లక్ష రూపాయల పెట్టుబడి తో పాటు ఢిల్లీలో వారికి తగిన వసతి సౌకర్యాలు కల్పించి ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 3900 పట్టబద్రుల ఓట్లు ఉన్నాయని, ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ న్యాయవాదులు సురభి అశోక్ ఎలుమల రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, సంగు గంగాధర్ యాదవ్ ఎండి రైసోద్దీన్ పెంట ప్రణయ్, ఖాజా అజీమ్, బర్ల వంశీ, దోనోజ్ వెంకటేష్, చిదుగు కృష్ణ, ఎల్లేష్, తాండ్ర నరసయ్య మారంపల్లి శంకర్, పాపేష్ ,విజయ పాటిల్, పొట్ట గోపి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి జగిత్యాల మీదుగా ఆదిలాబాద్ వరకు విస్తరించాలి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త;

సూర్యాపేట నుంచి జనగాం, సిద్దిపేట మీదుగా సిరిసిల్ల వరకు నిర్మాణం చేపట్టిన జాతీయ రహదారిని వేములవాడ, జగిత్యాల బీర్పూర్ మండలం జన్నారం, ఊట్నూరు, ఇంద్రవెల్లి మీదుగా ఆదిలాబాద్ వరకు విస్తరింపజేయాలి. ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, ఒంగోలు, గుంటూరు మొదలగు జిల్లాల నుండి జగిత్యాల మీదుగా మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రమునకు ఎక్కువ సరుకుల రవాణా వాహనాలు వేగంగా నడుస్తాయి. మహారాష్ట్రరాష్ట్రం లోని యావత్మాల్, అకోలా, అమరావతి వరకు నడుస్తాయి. ఈ జాతీయ రహదారి దాదాపు 350 కి.మీ. పొడవు కలిగి 6 జిల్లాలను కలుపుకుని వెళ్తుంది. ఈ జాతీయ రహదారి విస్తరింపజేస్తే తెలంగాణ రాష్ట్రం లోనే అతి పెద్ద పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలువబడే వేములవాడతో పాటు కొండగట్టు, ధర్మపురి, యాదగిరిగుట్ట, కొమురవెల్లి, ఇంద్రవెల్లి, నాగోబా మొదలగు దేవాలయాలను దర్శించుటకు ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు అనుసంధాన ప్రాంతాలు అభివృద్ధి జరిగి సుమారు 125 కి.మీ. దూరం తగ్గి, ఆర్థిక భారం తగ్గి, సమయం ఆదా అవుతుంది. ఈ రహదారి వల్ల గోదావరి తీరాన ఉన్న జగిత్యా లఆదిలాబాద్ జిల్లాల లోని వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా ఏర్పడి, అభివృద్ధి చెంది వాటి రూపురేఖలు మారుతాయి. జగిత్యాల జిల్లా ప్రజాసంక్షేమ సేవాసదన్ అధ్యక్షులు సూరజ్ శివశంకర్ మరియు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## ఘనంగా సద్గురు బాబా హరదేవ్ సింగ్జి జన్మదిన వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామం లో నీ గంగమ్మ గుడి లో సంత్ నిరంకార్ ఆధ్వర్యంలో లో సద్గురు బాబా హరదేవ్ సింగ్జి జన్మదిన వేడుకలు ఆదివారం ఘంనగా నిర్వహించారు జోనల్ ఇంచార్జ్ మోహిని అహ బీ క్షత్రియ సంచాలక్ తీరాకేష్ పాల్ జి ఆదేశానుసారం సంత్ నిరంకారి మిషన్ ఇస్లాంపు సేకర్ ఇంచార్జీ సామల నారయణ పాల్గొన్నారు ఈ సందర్బంగా పలువురు సభ్యులు మాట్లడుతూ ప్రాజెక్ట్ అమృతలో భాగంగా సద్గురు బాబా హరదేవ్ సింగ్జి జన్మదినోత్సవం ఘనంగ నిర్వహించారు జగిత్యాల, వంజరుపల్లి వేములవాడ లక్ష్మీపూర్ తదితర గ్రామాల నుండి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు సంత్ నిరంకార్ ఆధ్వర్యంలో 70 దేశాలలో సేవలు కొనసాగుతున్నాయని అన్నారు ప్రతి జీవకోటి ఆరోగ్యంగా ఉండాలంటే నీరు కలుషితం కాకుండా ఉండాలని మాతాజీ అజ్ఞానుసారం జగిత్యాల మండలం లక్షీపూర్ గ్రామంలో గంగమ్మ ఆలయం వద్ద స్వచ్ఛందంగా సేవకులు వచ్చి సేవ చేశారని అన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఇస్లాం పిర్ వంజరివల్ల ఆఫ్గాపూర్ లక్షమీపూర్ గ్రామాల మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆల్ ఇండియా లెవల్ సిల్వర్ మెడల్ అందుకున్న అంజయ్య

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

గత రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటిలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎస్.పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ వారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకొని ఈ నెల 10నుండి 15వరకు ఝూర్ఖాండ్ రాష్ట్రం రాంచిలో జరిగిన 68వ ఆల్ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో యాంటీ సబటేజ్ చెక్‌రూమ్ సెర్చ్ విభాగం విఐపి, వివిఐపి ఉండే నివాసంలో ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసే విధానంలో తెలంగాణ రాష్ట్రం తరుపు అందజయ్య సిల్వర్ మెడల్ సాదించారు.

## పెంపుడు కుక్కకు ఆపరేషన్

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట గ్రామం లోని రత్నాకర్ రెడ్డికి చెందిన పెంపుడు కుక్కకు మండల పశు వైద్య అధికారి డాక్టర్ సాహితి ఆపరేషన్ చేశారు. కుక్క గర్భాశయం నుంచి రక్తస్రావంతో బాధపడు తుండగా రత్నాకర్‌రెడ్డి మండల పశువైద్యాధికారిని సంప్రదించారు. దీంతో పశు వైద్యాధికారి డాక్టర్ సాహితి, వెటర్నరీ అసిస్టెంట్ వంశీ తో కలిసి సిజేరియన్ ఆపరేషన్ చేసి గర్భాశయంలో ఇన్ఫెక్షన్ ఉన్న కారణంగా గర్భసంచిని తొలగించారు. ఆపరేషన్ విజయవంతమైందని, ప్రస్తుతం ఆ కుక్క పరిస్థితి క్షేమంగానే ఉందని తెలిపారు. చికిత్స అందించిన వారిలో గోపాలమిత్ర శ్రీకాంత్, శ్యామ్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం మడక గ్రామంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యడగోని శ్రీకాంత్ గౌడ్ తండ్రి మ్యడగోని శంకరయ్య దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని శంకరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి నఓదెల మండల నాయకులు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, పోత్కపల్లి సింగల్ విండో మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎంపిటిసి ఆరెల్లి మొండయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ కే సతీష్ మాజీ ఎమ్మెల్యే పిఏ కల్లూరి సంపత్, ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ ఓదెల గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజ్ రమేష్, నాయకులు రాపర్తి మల్లేష్ బోయ సదానందం, చింతం వెంకటస్వామి, చింత మొగిలి,బియ్యాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## పోలీసుల పైకి దూసుకెళ్లిన వాహనం తనిఖీలు చేస్తున్న జగిత్యాల రూరల్ ఏఎస్ఐకి తీవ్ర గాయలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న శంకర్ తన సిబ్బందితో కలిసి గొల్లపల్లి రోడ్డులో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో పోలీసుల పైకి మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి ఢీకొట్టడంతో ఏ ఎస్ ఐకి తీవ్ర గాయాలు కాగా ఢీకొట్టిన వాహనం పై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా తీవ్ర గాయాల పాలైన సంఘటన రాత్రి జగిత్యాల లో చోటు చేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళితే పెగడపల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన బక్కయ్య అంజయ్య లు మద్యం సేవించి ద్విచక్రవాహనంపై జగిత్యాలకు వస్తుండగా రోడ్డు పై తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి వారి నుండి తప్పించుకునే క్రమంలో మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసులు ఆపిన ఆగకుండా వెళ్లే ప్రయత్నంలో రోడ్డు మీద వాహనాలు డ్రంక్ అండ్ డ్రై తనిఖీ చేస్తున్న ఏఎస్ఐ శంకర్ ను వాహనం తో ఢీకొట్టగా ఏఎస్ఐ తలకు కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి వాహనం అదుపు తప్పడంతో బైక్ పై ఉన్న బక్కయ్య ఆంజయ్య లకు తీవ్ర గాయాలయ్యాయి రోడ్డు పై గాయాలతో పడిపోయిన ఏఎస్ఐ బక్కయ్య అంజయ్య ను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తాటిపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం

-ఒకరు మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లి శివారులో శనివారం రోజున మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన రెడ్డిమల్ల స్నేహిత్ 21 సంవత్సరాలు తన స్నేహితుని యొక్క యూనికాన్ బైక్ మీద రాత్రి సమయంలో జగిత్యాలకు వస్తూ ఉండగా తాటి పెల్లి శ్రీరామ రైస్ మిల్ దగ్గర ఎదురుగా వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ వచ్చి రెడ్డి మల్ల స్నేహిత్ నడుపుతున్న హోండా యూనికాన్ బైక్ను డి కొట్టడంతో తలకు కాలుకు బలమైన గాయాలు అవ్వడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చెర్పించగా చికిత్సపొందుతూ ఆదివారం రోజున చనిపోయాడని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట గ్రామం వద్ద నాచుపల్లి గ్రామానికి చెందిన చిర్ర పాల్ 46 సంవత్సరాలు ఈనెల 14వ తేదీ శుక్రవారం రోజున జగిత్యాల నుండి నాచిపల్లి కి హెచ్ఎఫ్ డీలక్స్ మీద వెళ్ళే క్రమంలో అదుపు తప్పి ప్రమాదవశాత్తు క్రిందపడిపోగా తలకి తీవ్ర రక్త గాయాలు అవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ఆసుపత్రి నుండి ఎంజీఎం వరంగల్ ఆసుపత్రిలో చేర్పించగా ఆదివారం రోజున చికిత్స పొందుతూ మృతి చెందాడు అతని భార్య చిర్ర గంగ జమున ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు

# నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ పక్షాన పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట, సంగేమ్ గ్రామాలలో పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పట్టభద్రులుతమ మొదటి ప్రాధాన్యత ఓట్లన్నీ కూడా నరేందర్ రెడ్డికి వేసేలా కృషి చేయాలని కోరారు.



ఈ ఎన్నికల ప్రచారంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ , మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతుగంటి వెంక గౌడ్ పోతుగంటి శంకర్ గౌడ్ నరేష్ రామ చంద్రావు తదితరులు ఉన్నారు

# సాక్షాత్తు విష్ణువే శివార్చన చేసి తరించారు

## శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ

**కోరుట్ల, ప్రభాతవార్త:**



సాక్షాత్తు శ్రీమహావిష్ణువే ఆ పరమేశ్వరుని అర్చన చేసి తరించారని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్న శ్రీలింగ మహాపురాణ సప్తాహంలో భాగంగా ఆదివారం 5వ రోజు ప్రవచనం కొనసాగింది. ఈ సందర్భంగా శర్మగారు మాట్లాడుతూ కేవలం మానవులే కాదు సృష్టికర్త బ్రహ్మదేవుడు సృష్టిని నడిపించే దశావతారాల మూలపురుషుడు విష్ణు మూర్తి కూడా ఆ శివున్ని పూజించారన్నారు. శ్రీమహావిష్ణువు ధరించే సుదర్శన చక్రం శివుడు విష్ణుమూర్తికి అనుగ్రహించిందేనని శ్రీలింగ మహాపురాణంలో పేర్కొన్నట్లు వివరించారు. మోహిని అవతారంతో విష్ణుమూర్తి శివునికి అర్ధాంగిగా మారి సృష్టిని రక్షించే బాధ్యతను తీసుకున్నారన్నారు. త్రిపురాసురుని మొదలుకొని ఎందరో రాక్షసులను సంహరించే క్రమంలో విష్ణుమూర్తి, శివుని అనుగ్రహం పొందడం శాస్త్రాల్లో సవివరంగా చెప్పబడిందన్నారు. లింగ రూపంలో ఉన్న శివుణ్ణి పూజిస్తే సమస్త దేవి, దేవతలందరినీ పూజించిన ఫలం కలుగుతుందని, అంతటి మహత్తు లింగరూపానికి ఉందని వివరించారు. ప్రతిరోజు ఎవరైతే క్రమం తప్పకుండా లింగ రూపంలో ఉన్న శివున్ని అర్చన చేస్తారో, వారి ఇంటిలో, వ్యాపార, వ్యవహారంలో సుఖ, సంతోషాలకు లోటు ఉండదన్నారు. అందుకే ప్రతి ఇంటి ముందు ఉండే తులసి కోటలో శివలింగాన్ని పెట్టి పూజించడం సనాతన ధర్మంలో భాగంగా ఆచరణలో ఉందన్నారు. శివార్చనలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటిది పాశుపత రుద్రాభిషేక అర్చన అని, ఇవి 64 రకాల పాశుపతార్చనలుగా లింగపురాణంలో వివరించబడిందని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు నీలి కాశీనాథ్, వొటారి చిన్న రాజన్న, మంచాల రాజలింగం, శక్కరి వెంకటేశ్వర్, రాచకొండ దేవభూమయ్య, పొద్దుటూరి జలంధర్, రుద్ర సుధాకర్, శక్కరి అశోక్, వనపర్తి చంద్రం, పల్లెర్ల మహేందర్, నీలి శ్రీనివాస్ఖితో పాటూ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి


**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:**



పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆదివారం మెట్టుపల్లి పట్టణం అంబేద్కర్ స్టేడియంలో ఉదయం వాకర్స్ పట్టభద్రులను కలసి మొదటి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటకరి సాయన్న కూడా గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారం కార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల లక్ష్మణ్, గోరుమంతుల సురేందర్, పురుషోత్తం ,బద్రి, పులిమామిడి ప్రవీణ్, నరేష్, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు..

## మాజీ చీఫ్ జస్టిస్ 50 సంవత్సరాల పెళ్లివేడుకలకు హాజరైన మాజీ మంత్రి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



మాజీ చీఫ్ జస్టిస్ "ఈశ్వరయ్య" 50 సంవత్సరాల పెళ్లి వేడుక కీసర లో ని ఆయన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారుఈ వేడుకలో మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘపు మొదటి చైర్మన్ "జి.రాజేశం గౌడ్" కుటుంబ సభ్యులు కొడుకు "జి.రణధీర్ గౌడ్" మరియు వియ్యంకుడు "అమరేందర్ గౌడ్" మాజీ చీఫ్ జస్టిస్ "ఈశ్వరయ్య" కి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మాజీ మంత్రి "జి.రాజేశం గౌడ్"..తో పాటు మాజీ శాసనసభ్యులు .."సత్యనారాయణ గౌడ్" జగిత్యాల జిల్లా దుర్గా కళామందిర్ థియేటర్ నిర్వాహకులు "శ్రీనివాస్ గౌడ్" గ ఏ.టీ.ఎం హాస్పిటల్ నిర్వాహకులు "డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్" మాజీ చీఫ్ జస్టిస్ "ఈశ్వరయ్య" కి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" "ఈశ్వరయ్య" చీఫ్ జస్టిస్ గా మరియు బీసీ కమిషన్ నేషనల్ చైర్మన్ గా పని చేశారని గుర్తు చేయడం జరిగింది.




## అంజిరెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం

**మేడిపల్లి, ప్రభాతవార్త:**



ఫిబ్రవరి 27 తారీఖున జరగబోయే పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు కొండాపూర్ బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మ్యాకాల రాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ చదువుకున్నవారికి చిన్నమైల్ అంజిరెడ్డి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యతగా ఒకటో నెంబర్ ఓటు వేయవలసిందిగా విద్యార్థులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వడ్లగట్ల గణేష్, చందా రమేష్, అల్లే రాజేష్, సుదవేణి నరేష్, చింతకింది ఆనందం, ముద్రకోలా నర్సయ్య, కొల్లూరి గంగరాజం, మోత్కుల విజయ్, నవీన్, అజయ్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన అలవాల గంగాధర్ ఈ నెల 15న గుండెపోటు తో మరణించారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు ఉండగా గత 6 నెలల క్రితం గంగాధర్ భార్య కూడా చనిపోయింది . దీనితో ఇద్దరు కూతుళ్ల ఆనాథలు అయిపోయిన విషయం గ్రామానికి చెందిన ద్యావనపెల్లి రాధాకృష్ణ రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని సోదరుడు ద్యావన పెల్లి రామక్రిష్ణ, మార్కెట్ చేర్మెన్ పన్నాల అంజిరెడ్డి లు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలి మాజీ జడ్పీటీసీ కొంతం రాజాం, నగునూరి గంగాధర్, యువ నాయకులు పుల్లవేణి రాజేందర్, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువకుడిపై దాడి

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన నడిగట్ల మల్లేశం తండ్రి గంగారం యొక్క చిన్న కొడుకు అయినా నడిగట్ల హరీష్ శివరాత్రి మోనికను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కులాంతర వివాహం ఇష్టం లేని శివరాత్రి మోనిక యొక్క కుటుంబ సభ్యులు, బంధువులు ఆదివారం రోజున నడిగట్ల హరీష్ యొక్క అన్న నడిగట్ల మహేష్ పై దాడి చేయగా మహేష్ కు రక్త గాయాలు కాగా స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కొడిమ్యాల ఎస్సై సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ చలి గల్ గ్రామంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగాలు ఉపాధిలో కల్పించడంలో విఫలం అవడం వలన తెలంగాణ ప్రజలుకాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ ఆకాంక్షతో అవకాశం కల్పించారో దానికి అనుగుణంగా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం లోనే 56 000 ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించింది అని జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయడం జరిగింది త్వరలోనే గ్రూప్స్ డిపార్ట్మెంట్ అంగన్వాడీ మెగా డి ఎస్ సి నోటిఫికేషన్స్ రాబోతున్నాయి అని తెలిపారు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా మీ అందరి సహకారంతో ప్రశ్నించే గొంతుకగా గెలిపించారు శాసన మండలిలో అందరి కంటే ఎక్కువ సమయం తీసుకొని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు మళ్ళీ ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అవకాశం కల్పించిన పోటీకి సుముఖంగా లేక పోవడంతో పార్టీ అందరికి సుపరిచితుడు అయిన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి అభ్యర్థిగా ఎన్నుకోవడం జరిగిందని నరేందర్ రెడ్డి విద్యవంతుడు విద్యార్థుల నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి ప్రభుత్వంతో మీ సమస్యలు పరిష్కరించే విదంగా మీ వారధిగా నరేందర్ రెడ్డి అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జున్ను రాజేందర్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు గాజంగి నందన్న పెద్దన్న వెంకన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల పోటీలను ప్రారంభించిన రిజిస్టర్ డా.విద్యాసాగర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస వ్యవసాయ కళాశాలలో యూనివర్సిటీ స్థాయి బోధనేతర సిబ్బంది మూడు రోజులపాటు నిర్వహించే క్రీడలను ఆదివారం రోజున రిజిస్టర్ డా.జి.ఈ.సి. హెచ్ విద్యాసాగర్ ప్రారంభించారు క్రీడలు యూనివర్సిటీ ఉద్యోగులలో శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది క్రీడలకు జగిత్యాల లోని పొలాస వ్యవసాయ కళాశాల వేదిక కావడం ఎంతో సంతోషమని మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలు ఉద్యోగులలో స్నేహపూరిత వాతావరానాన్ని కల్పిస్తుందన్నారు ఒక్కో జోన్ లో 35 చొప్పున 175 మంది భోదనేతర సిబ్బంది ఉద్యోగులు ఈ పోటిల్లో పాల్గొంటున్నారని తెలిపారు స్థానిక నార్తన్ తెలంగాణ జోన్ జగిత్యాల రాజేంద్రనగర్ జోన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ జోన్ సెంట్రల్ తెలంగాణ జోన్ వరంగల్ సౌతన్ తెలంగాణ జోన్ పాలెం జట్లు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు ఈ టోర్ని లో క్రికెట్ వాలిబాల్ టేబుల్ టెన్నిస్ రన్నింగ్ జావలిన్ క్యారమ్స్ షటిల్ బాల్ బ్యాట్మెంటిన్ లలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు ఈ పోటీలకు వేధికైనా జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాల డీన్ సిబ్బంది క్రిడల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు ఎంతో



అభినందనీయమన్నారు ఈ టోర్నీలో పాల్గొనే ఉద్యోగ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని డా. విద్యా సాగర్ కోరారు ఈ కార్యక్రమం లో అసోసియేట్ డీన్ డాక్టర్. భారతి నారాయణ బట్ పరిశోధనా స్థానం ఏడిఆర్ డాక్టర్. డి. శ్రీలత పరిశీలికులు డాక్టర్. జె. సురేష్, యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది అధ్యక్షులు శ్రీనివాస యాదవ్ ఉపాధ్యక్షులు పి. మహేష్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ జహంగీర్ జాయింట్ సెక్రటరీ జయరాం కళాశాల ఓఎస్‌పి డాక్టర్. ఎన్. మహేష్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.వెంకట గణేష్ పాల్గొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా బోధ నేతర సిబ్బంది వివిధ డ్రెస్ కోడ్ లలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించి వ్యవసాయ గీతాల్పన జ్యోతి ప్రజ్వలన క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించి రిజిస్టర్ ప్రత్యేక అభినందనలను క్రీడాకారులకు తెలియజేశారు అనంతరం రిజిస్టర్ వ్యవసాయ కళాశాల బాలుర వసతి గృహం సందర్శించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ శారదా సిద్ది రామ నాట్యాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ శారదా సిద్ది రామ నాట్యాలయం వారి 5వ వార్షికోత్సవ వేడుక అంగ రంగ వైభావంగా జరిగాయి. నాట్యచారిని, గుంటి యమున, వారి శ్రీవారు గుంటి జగదీశ్వర్ గార్ల, 25వ పెళ్లిరోజు వేడుకలు, కూడా( సిల్వర్ జూబ్లీ) ఇదే వేదికపై ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ,గత ఐదు సంవత్సరాలుగా నాట్య రంగంలో విశేషమైన కృషి కలుపుతూ, ఎందరికో నాట్య విద్యను నేర్పుతూ, వారిని నిష్ణాతులను చేస్తున్న యమున గారి కృషిని అభినందించారు. కుటుంబంలో ఒక్కరికె ఇలాంటి కళ ను నేర్పలేకపోతున్నాం. అలాంటిది వారు గత ఐదు సంవత్సరాలుగా వందలాది మంది చిన్నారులను నాట్య మయూరిల లాగా తీర్చిదిద్దిన ఘనత యమున గారికి దక్కుతుందని, వారి సేవలు అనిర్వేచనీయమని, తవుటు రామ చంద్రం పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో నాట్యాచారిని యమున, వారి శ్రీవారు గుంటి జగదీశ్వర్, వ్యాపారవేత్త ఊటురి ఓంకార్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, నాట్యకలను అభ్యసిస్తున్న చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 26న మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించిన ఆలయ సభ్యులు ఆలయ అర్చకులు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా తేదీ 26 బుధవారం రోజున ఉదయం 6 గంటలకు సర్వదర్శనం, ధ్వజారోహణ ఏకవానము భజన కార్యక్రమాలు ఉదయం 11 గంటల 45 నిమిషాలకు శివరాత్రి రోజున శివ పార్వతుల కళ్యాణం ఆలయ ఆవరణలో జరుగునని తెలిపారు. అలాగే స్వామి వారికి అభిషేకాలు పల్లకి సేవ రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో నిషి పూజ కార్యక్రమంలో, భక్తులు పాల్గొనాలని కోరారు. గురువారం రోజున ఏకహవన భోజన సమాప్తి, మధ్యాహ్నం 12 గంటలకు. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో ఆలయ కమిటీ సభ్యులు కొత్తపెల్లి శ్రీనివాస్ కూతురి శ్రీలత లక్ష్మీనరసింహారావు కూతురి భాస్కర్ ఆలయ అర్చకులు గుంటి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






## మరణించిన గొర్ల కాపరులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

### –యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

రాయికల్ ప్రభాతవార్త :



అడవిలో ఎండనక, వాననక గొర్లు మేపుతూ ప్రమాద వసత్తు మరణించే గొర్లకాపరులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా పతకం ప్రకటించి నిరంతరం అమలు చేయాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.. రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామ యాదవ సంఘ సమీక్ష మరియు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిదిగా యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ పాల్గొని యాదవ సంఘ సభ్యులతో కలిసి మాట్లాడుతూ యాభై సంవత్సరాలు నిండిన గొర్ల కాపారులకు పెన్షన్ ఇవ్వాలని,యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,జనాభా ప్రాతిపదికన చట్ట సభలలో యాదవులకు రిజర్వేషన్ కల్పించి ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో.. యాదవ సంఘ సభ్యులు యాదవ నేని రాజలింగం యాదవ్, తాలూక రాజేష్ యాదవ్, మోతుకు మహేష్ యాదవ్, ఒరే నర్సయ్య యాదవ్, లింగన్న యాదవ్, బైరి గంగ మల్లు యాదవ్, వెంకటేష్ యాదవ్, గంగారెడ్డి యాదవ్, శ్రీను యాదవ్, మనోజ్ యాదవ్, జంగిలి గోవర్ధన్ యాదవ్, లాల్చువుల చరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

### -జగిత్యాల వ్యవసాయ అధికారి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని ఈ యాసంగి 2025 కి 38వేల ఎంమ్ టి యూరియా అవసరముండగా 23.2.2025 వరకు 36వేల ఎం మ్ టి యూరియా జగిత్యాల జిల్లాకు సరఫరా జరిగిందని గత రెండు రోజులుగా మంచిర్యాల నుండి 500 ఎం మ్ టి యూరియా తిమ్మాపూర్ హైదరాబాదు నుండి 1000 ఎం మ్ టి యూరియా జనగామ నుండి 500 ఎం మ్ టి యూరియా తెప్పించడం జరిగిందని సోమవారం రోజున ఆర్ ఫ్ సి ల్ 300 ఎం మ్ టి ఆర్ సి ఎఫ్ 300 ఎం మ్ టి ఎన్ బి సి ఎల్ నుండి 700 ఎంటి యూరియా వస్తుందని రైతు సోదరులు ఎలాంటి ఆందోళన చెంద వద్దని జిల్లా వ్యవసాయ అధికారి రామ్ చందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేటీ ప్రజావాణి కార్యక్రమం రద్దు

### -జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 24 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు

# కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

## - ముత్తారం, పారుపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరది సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ముత్తారం మండలంలోని ముత్తారం, పారుపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టభద్రులను కలుస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపిస్తే సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్సీగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కోల విజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, మండల సీనియర్ నాయకులు చొప్పరి సంపత్, తూటి రఫీ, పీక శంకర్, యూత్ నాయకులు కె.శ్రీకాంత్, కె.జీవన్, రాజు, మధు, రమణ రెడ్డి, కిరణ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### -ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం
### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు ఈ నెల 27 వ తేదీన జరగబోయే మెదక్నిజామాబాద్ఆదిలాబాద్ కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం జూలపల్లి మండలంలోని నాగులపల్లి, చీమలపేట,తేలుకుంట,పెద్దాపూర్, జూలపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటిఇంటికి ప్రచారం నిర్వహించి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క పట్టభద్రునికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని పట్టభద్రులను నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,తాజా మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్,లోక జలపతి రెడ్డి,గొట్టే ముక్కలు రవీందర్ రెడ్డి,కందుకూరి అంజయ్య,ఆమీరి శెట్టి రాంచంద్రం,రాగాల రావి,తొంటి మధుకర్,ముతేర్ల సమ్మయ్య,గొట్టే ముక్కల హనుమంత రెడ్డి,మంద లక్ష్మణ్,బోట్ల వెంకటేష్,మంద రమేష్,పెసర స్వామి,చొప్పరి సంతోష్,వంశీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల్లో యదేచ్ఛగా కలప వాడకం

బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

మండలంలోని కొన్ని ఇటుక బట్టిలు రిజర్వ్ ఫారెస్ట్ దగ్గర్లో బయ్యారం పెద్దచెరువు అలుగు సమీపాన ఆరు,ఏడు బట్టీలకు కలపను వాడుతూ ఇటుకలను తయారు చేస్తున్నారు. బట్టీలకు ఆనుకొని రిజర్వ్ ఫారెస్ట్ ఉండడంతో ఇటుక బట్టీల వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. టింబర్ డిపోల నుండి కలపను వాడుతున్నామంటూ చెబుతూనే అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమ కలపను వాడుతూ పర్యావరణానికి ముప్పు తెస్తున్నారని పలువురు ఆరోపించారు. మండలంలో ఏదైనా పచ్చని చెట్టు తొలగించాలంటే దానిపై సవాలక్ష కొర్రీలు, ఆంక్షలు పెట్టే అధికారులు పచ్చని వేప, ఇతర చెట్లను తొలగిస్తూ ఇతర పచ్చి కలపను వాడుతున్నా అటువైపు కూడా అటవీశాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై పులువురు విమర్శిస్తున్నారు. దీంతో కొందరు ఇటుక బట్టీల యజమానులు కలప వాడకుండా కలప వాడే ఇటుక బట్టీల వారితో తలనొప్పులు అందరికి తీసుకొస్తున్నట్లు వాపోతున్నారు.

## ముంగి రమేష్ సేవలు స్ఫూర్తిదాయకం

*గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:*

సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు, మద్దివంచ గ్రామశాఖ మాజి కార్యదర్శి ముంగి రమేష్ చేసిన సేవలు మరువలేనవని, ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని మండల మాజివైస్ఎంపిపి, పార్టీ రాష్ట్రసమితిసభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ముంగిరమేష్ 9వ వర్ధంతి సందర్భంగా స్తూపంవద్ద ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి గ్రామకార్యదర్శిగా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిననాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అన్నారు. ఆయన ప్రజలకోసం చేసిన త్యాగాలను యవత స్ఫూర్తిగా తీసుకోవాలని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గడ్డిపాటి రాజారావు అద్యక్షతన జరిగిన వర్థంతి కార్యక్రమంలో పార్టీ మండల సహాయకార్యదర్శి రాగం రమేష్, మేకపోతుల వెంకన్న, రాగం కృష్ణయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, రాగం పుల్లయ్య, చౌకాల భిక్షం, సర్వర్మియా, దాదేమియా, రాగం కృష్ణ, బైరి శ్రీనివాస్, సయ్యద్ గౌస్పాషా, దూపాటి ప్రవీణ్, తదితరులున్నారు.

## పజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి

### -సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి. నాగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మంగపతిరావు భవన్లో ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవిభజన చట్టంలో పెర్కొన్నట్లుగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన విషయమై బడ్జెట్ కెటాయింపు చేయడంలో ఈసారికూడ రాష్ట్రప్రజలకు కేంద్రప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. రాష్ట్రం నుండి ఎనిమిదిమంది ఎంపిలుగా ప్రజలు గెలుపించుకున్నా బడ్జెట్ కెటాయింపులో కృషిచేయకపోవడం, బిజెపి పాలిత రాష్ట్రాలకు అధికబడ్జెట్ కెటాయించడం తెలంగాణ రాష్ట్రంపై సవితితల్లి ప్రేమ చూపడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, మల్లెల నాగమణి, కందునూరి ఈశ్వరలింగం, బొబ్బా ఉపేందర్, తాళ్ళపల్లి రమా, చింత మౌనిక, బాగం లోకేశ్వరావు, కైబాబు, చింతబాబు, కుంట రామకృష్ణ, షేక్ మౌలానా, తదితరులున్నారు.




## శ్రీఘ్ర దర్శనం కలిగేలా ఏర్పాట్లు

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న భక్తులకు శ్రీఘ్ర దర్శనం కలిగేలా మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరుగాంచిన తెలంగాణ ప్రజల ఇలవేల్పు వేములవాడ రాజన్న ఆలయంలో ఈ నెల 25, 26, 27 తేదీలలో జరిగే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు, గుడి చెరువు వద్దనున్న మైదానంలో ఏర్పాట్లు, శివార్చన స్టేజ్, ధర్మగుండం, క్యూలైన్లను పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఈ జాతరకు తరలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. భక్తులకు చలవ పందిళ్లు, తాగునీటి వసతి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఇద్దరి కి చూపులు ప్రసాదించిన నేత్రదాత గోపతి లింగయ్య

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రా నివాసి అయిన గోపతి లింగయ్య మృతి చెందగా ముద్దసాని చేరాలు బోడకుంట చిన్నస్వామి అల్లం సతీష్ నేత్రదానం పై అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం తో జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి మండల అధ్యక్షులు కొండ్ర.వేణు క్యాతం మల్లేశం ఆధ్వర్యంలో లిజుశి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య మధురమ్మ, కుమారులు కోడండ్లు తిరుపతి , లావణ్య మహేందర్ భాగ్య.రమేష్ స్రవంతి, అజయ్.మనుమలు మనుమరాండ్లకు సహకరించిన బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు సారన్నగ లు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు

## పింగలి శ్రీపాల్రెడ్డి గెలుపుతోనే సమస్యల పరిష్కారం

బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



ఈ నెల 27న జరిగే నల్గొండ- ఖమ్మం-వరంగల్ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్టియు అభ్యర్థి శ్రీపాల రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ శాఖ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ అన్నారు. మీ అమూల్యమైన ఓటును సీరి యల్ నెంబర్ 16లో పింగలి శ్రీపాల్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. వారిని గెలిపిస్తే హామిలను నెరవేరుస్తారని, సిపిఎస్ రద్దు, 2003ఉపాధ్యాయులకు ఓపిఎస్ వర్తింపు, మంచి ఫిట్మెంట్తో కూడిన పిఆర్సి, క్వార్టర్లీ ప్రమోషన్లు, ఏకీకృత సర్వీస్ నిబంధనలు, ఉపాధ్యాయ అధ్యాపకులు, కాంట్రాక్ట్ టీచర్లకు నూతన హెల్త్కార్డులు, టైంటేబుల్ మార్పు వంటి హామిల అమలుకై కృషిచేస్తారని తెలిపారు

# రైతు రాజి రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించిన బిఆర్ఎస్ నేతలు

## రైతుల పట్ల కాంగ్రెస్‌ది సవతి తల్లి ప్రేమ

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సామాన్య రైతు అబ్బాడి రాజిరెడ్డి ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ మేరకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నేతలు రాజిరెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ తండ్రుల నుండి కాస్తులో ఉండి 2018 లో ప్రభుత్వ జీవో ప్రకారం పి ఓ టి చట్టంలో కేవలం 30 గుంటల లావాణి పట్టాను తన పేరు పై రెవిన్యూ అధికారులు సర్వే చేసి పట్టా ఇచ్చిన పట్టాను ఇప్పుడు అధికారులు అక్రమమని కేసులు పెట్టి జైలు కు పంపడం అన్యాయం,అక్రమమని అన్నారు.సామాన్య రైతు,గొంతు ఆపరేషన్ అయి మాట్లడలేని,తిన లేని పరిస్థితులలో ఉన్న రాజిరెడ్డి ని అరెస్టు చేయడం పట్ల ప్రభుత్వానికి రైతుల పై ఉన్న సవతి తల్లి ప్రేమ అర్థం అవుతుందని అన్నారు. అదికారులకు ధైర్యం ఉంటే 2018 పిఓటి చట్టం ద్వారా పట్టాలు పొందిన అందరి పై కేసులు పెట్టాలని,అప్పటి అధికారులను కూడా భాద్యులు వేయాలని నాయకులు అన్నారు.ప్రజలు అన్ని గమనిస్తు న్నారని రానున్న రోజులలో కచ్చితంగా బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్,ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ సర్పంచ్ మాట్ల మధు, పూసపల్లి సరస్వతి,సతీష్ రెడ్డి,తిరుపతి రెడ్డి, చక్రపాణి,బొడ్డు శ్రీధర్, అఫ్రోజ్,బొల్గం శ్రీనివాస్, సత్తిరెడ్డి,తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## భారతీయ జనతా పార్టీ నాయకుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**-విద్యావంతులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించాలి**

**-మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్**

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో ఆదివారం రోజు ఎమ్మెల్సీ పట్టబద్రుల అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డిని ఉపాధ్యాయులు మల్క కొమరయ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది మండలంలోని గ్రాడ్యుయేట్స్ తమ ఓటును భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటును వేయాలని బ్యాలెట్ నమూనా పత్రాలతో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ మాట్లాడుతూ గెలిచినా తర్వాత విద్యాతో వ్యాపారం చేసేవారికి ఓటు వేసి గెలిపించారాదని, సామజిక సేవ కార్యక్రమలు చేస్తు ప్రజలకు అందుబాటులో ఉండే బిజెపి అభ్యర్థికి ఓటువేసి డా,, చిన్న మైల్ అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించలని కోరారు

## క్లాస్‌మెట్‌కు ఆర్థిక సాయం అందజేసిన మిత్రులు

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:



తగళ్ళపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2001 2002 లో పదవ తరగతి బ్యాచ్ కి చెందిన రాము అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ దిన స్థితిలో ఉండగా పదవ తరగతి క్లాస్మేట్ మిత్రులు 27100 రూపాయలను అందజేసి అతనికి అండగా నిలిచారు.ఈ మేరకు రాము కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.అనంతరం ఆపదలో అండగా నిలిచిన పదవ తరగతి బ్యాచ్ మిత్రులకు రాము కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి బ్యాచ్లో ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

## నరేందర్ రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ నేతల ముమ్మర ప్రచారం

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి,సారంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు కోసం ముమ్మర ప్రచారం చేస్తున్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కాంగ్రెస్ నేతలు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పూర్మని రామ్ లింగారెడ్డి,నేరెళ్ల నరసింగం గౌడ్,లింగాల భూపతి,సుద్దాల కరుణాకర్,మునిగేలా రాజు, గుగ్గిళ్ళ భరత్ గౌడ్,సంచుల కిషన్,గుండి పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా సమీకృత కార్యాలయ సముదాయము (కలెక్టరేట్) లో సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రజలు వినతులు ఇవ్వడానికి సోమవారం కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మరియు మహా శివరాత్రి జాతర సందర్భంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల, జాతర విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించ వలసిందిగా పేర్కొన్నారు.

## అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ గుడి ఆవరణలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ మాట్లాడుతూ నిందితుడు బి జె పి పార్టి సపోర్టర్ అయిన రవీందర్ వేములవాడ గుడి ఆవరణం లో వున్నా దర్గా గురించి దర్గా హఠావో వేములవాడ భాచవో అంటూ మాట్లాడిన విడియో వైరల్ అయి ఒక వర్గం వారిని కించపరిచే విదంగా వుండి రెండు వర్గాల వారిని రెచ్చగొట్టే విదంగా ఉన్నందున నిందితుని పై కేసు నమోదు చేయనైనది తెలిపినారు. రెచ్చగొట్టే విడియోలను సోషల్ మీడియా, వాట్సాప్ ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్, షేర్ చేసిన ఫార్వర్డ్ చేసిన, కామెంట్ చేసిన వారిపై కూడా చట్ట రిత్య చర్య తీసుకోబడుతుందన్నారు

# సిరిసిల్ల వార్త

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలం లోని తెనుగువాండ్లపల్లె పాడిరైతు గొడుగు రాజమల్లయ్య - లక్ష్మీల కూతురు రవళి వివాహానికి కరీంనగర్ డెయిరీ సూపర్ వైజర్ గుర్రం సతీష్ రెడ్డిఆదివారం పుస్తె మెట్టెలు అందించారు.ఈ సందర్భంగా గుర్రం సతీష్ రెడ్డి మాట్లాడుతు కరీంనగర్ డెయిరీ రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని సూచించారు . డెయిరీ లో సభ్యత్వం ఉన్న ప్రతి పేద రైతు ఆడ పిల్లల వివాహానికి సాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు బాలమల్లు,కార్యదర్శి నవీన్, రెతులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-సంస్కృతి సారధి శ్రీధర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



ఎండ తీవ్రత ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సాంస్క ృతిక సారథి శ్రీధర్ రెడ్డి కళాజాతలో అవగాహన కల్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో సిరిసిల్ల పట్టణం బి వై నగర్, సుందరయ్య నగర్ లో తెలంగాణ సాంస్క ృతిక సారథి ఎడమల శ్రీదర్ రెడ్డి కళా బృందం ఆదివారం కళా ప్రదర్శన తో అవగాహన కల్పించారు.వేసవి కాలం లో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు వేసవికాలం లో అదికమైన ఎండలు వడగాలుల తీవ్రత దృశ్య ప్రజలందరూ అప్రమత్త మై తగు జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న కొద్ది రోజుల్లోనే అధిక ఉష్ణోగ్రతలు తీవ్ర మైన వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు వేసవి కాలం లో తీసుకో వలసిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలనీ కూలి పనికి వెళ్ళేవారు. ఉదయం సాయంత్రం పనులు చేసుకోవాలనీ ఎండ లో పని చేసే టప్పుడు బయటికి వెళ్లినప్పుడు తల పాగ టోపి గొడుగు మంచినీరు వెంట తీసుకు పోవాలన్నారు. ఎండవడ దెబ్బ తగిలిన వారికి చల్ల నీటినీ తాగించి తడిగుడ్డ తో తుడిచి నిమ్మరసం ఉప్పు కలిపి తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని అర గంటకు ఒకసారి మంచి నీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ తీసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమములో శ్రీరాముల రామచంద్రం , గడ్డం శ్రీనివాస్ ,గుగ్గిల్ల పర్శ రాములు ,వంతడుపుల గణేష్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# దళితులకు జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి

## డీఎచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో ఉన్న 20 శాతం దళితులకు జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని డీఎచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లా అధ్యక్షులు మోనుగురి హన్మంత్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా దళిత మహిళలపై ఎన్నో దాడులు అఘాయిత్యాలు, దౌర్జన్యాలు, జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోకపోవడం అత్యంత బాధాకరమన్నారు. నిర్వీర్యం అయిపోతున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.జె ఏ సి నాయకులు పేట భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ లు మాట్లాడుతూ ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, అర్హులకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితుల కోసం కేటాయించిన అంబేద్కర్ ఓవర్సీస్ నిధిని మెరిట్ ప్రకారం విదేశీ విద్య కోసం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పౌర హక్కుల దినోత్సవంలో అవకతవకలు జరగకుండా పటిష్ట పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టీ యు సి జిల్లా కార్యదర్శి ముక్రమ్, జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి రామిండ్ల రాంబాబు, జిల్లా కోశాధికారి చిట్యాల లక్ష్మణ్, శనిగారపు ప్రవీణ్, వెన్న మహేష్, నాయకులు కొండ రాజయ్య, బొమ్మెన పురుషోత్తం, ఆత్మకూరి రాజేశం, అంతడుపుల స్వామి, జ్యోతి, మొగిలి సాగర్. గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

## స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

ఓదెల ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభించినారు ఈ సందర్భంగా ప్రధాన అర్చక బృందంచే ఉదయం అగ్రోదకం, కృచ్ఛ్రచరణం ,శ్రీ మహాగణపతి పూజ ,గౌరీ పూజ, శివ పుణ్యహావాచనం, నాంది సమారాధనము,అఖండ దీపస్థాపన ,అంకురార్పణ హారతి, మంత్రపుష్పం మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు సాయంత్రం ధ్వజారోహణ, శివయాగ మండప స్థాపన, ప్రధాన కలశ స్థాపన, హారతి, మంత్రపుష్పములు మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు 24 2 2025 సోమవారం రోజున వేద పండితులు, ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఈ కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశామని అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామని



స్వామివారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ప్రభాతవార్త, పెగడపల్లి:



కాంగ్రెస్ పార్టీ పట్టబద్దలు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబదులను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు.ఎన్నికల సందర్భంగా పెగడపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల గురించి పాలకులు పట్టించుకోలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని,జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగిందని, దీని ద్వారా భవిష్య త్తులో కూడా నిరుద్యో గులకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయడం జరుగు తుందని,మన పార్టీ అభ్యర్థి పైన ప్రతిపక్షలు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం జరుగు తుందని,పార్టీ నేతలు అందరూ గత 10 సంవత్సరాలు ఆధిక రంలో ఉన్న బీజేపీ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నిరుద్యోగుల పట్ల చేసిన అన్యాయాన్ని ప్రతి పట్టబద్రుడికి వివరించాలని,రైతులకు సంబంధికి కూడా రుణమాఫీ కానీ వారికి కూడా రుణాలను మాఫీ చేస్తామని,బోనస్ డబ్బులు రాని వారికి కూడా బోనస్ డబ్బులు వీలైనంత త్వరగా అందించేల బాధ్యత నేనే స్వయంగా తీసుకుంటానని, పట్టభద్రులు నరేందర్ రెడ్డి గారి సిరియర్ నెంబరు 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,అదే విధంగా రేపు కరీంనగర్లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సభలో పెద్ద ఎత్తున పట్టభద్రులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు తాటిపర్తి శోభారాణి, వోరుగాల శ్రీనివాస్ , కర్ర భాస్కర్ రెడ్డి, కడారి తిరుపతి, పూసల తిరుపతి, అమీర్ శెట్టి మల్లారెడ్డిచెట్ల కిషన్, కుంచె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 25న బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీ లక్ష్మి పంక్షన్ హాల్లో 25న ఉదయం 10గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ భవిష్యత్తు కార్యచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, మాజీ వార్డు మెంబర్స్,మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు,ఫ్యాక్స్ కమిటీ సభ్యులు, నాయంకులు, కార్య కర్తలు అధిక సంఖ్య లో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి

## -సమస్యలపై అవగాహన ఉన్న అభ్యర్థి నరేందర్ రెడ్డి

## -జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రచారం


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యా వ్యవస్థ బలవపేతానికి కృషి చేయడంతో పాటు గత కొన్నేళ్లుగా విద్యా సంస్థలు నడుపుతున్న అనుభవమున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి విద్యా, ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై అవగాహనా ఉన్నదని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో జీవన్ రెడ్డి ఆదివారం గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థులలో అందరి కంటే అర్హత కలిగిన వ్యక్తి విద్య వేత్తనరేందర్ రెడ్డి అనీ చెప్పారు.ఇప్పుడు చాలా మంది పిల్లలు అల్ఫోర్స్ కాలేజీలో చదివిన వారేనని చెబుతూ వేల మంది స్టూడెంట్స్, పేరెంట్స్ కు నరేందర్ రెడ్డి సూపరిచితుడెనని తెలిపారు. మీ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు చెప్పి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను జీవన్ రెడ్డి కోరారు. వూట్కూరి నరేందర్ రెడ్డి మన జగిత్యాల జిల్లాకు చెందిన వారని ఆయనకు ఈ నెల 27న జరిగే పోలింగులో మొదటి ప్రాధాన్యత ఓటు వేసిభారీ మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని గ్రాడ్యుయేట్లను జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఓటర్లను కలిసి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు.ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పుప్పాల అశోక్, గాజుల రాజేందర్,రేపల్లె హరికృష్ణ, సంత గౌతమ్ రెడ్డి, ఎలిగేటి నర్సయ్య, పరీక్షిత్ రెడ్డి, అల్లాల రమేష్ రావు,ఎర్ర నర్సయ్య, భీరం రాజేష్,స్వామిరెడ్డి, లైశెట్టి విజయ్,జేడి,గంగాధర్, మానవురి మహేష్,తాండ్ర సురేందర్, ఎన్నం మధుకర్ రెడ్డి, నక్క జీవన్, గిరిధర్,ఆడెపు రాజేష్,మున్నా,పెండెం మహేందర్, బొల్లి శేఖర్, చిట్ల అంజన్న, పిప్పరి అనిత,హనుమండ్ల జయశ్రీ,నాగిరెడ్డి రజిత,సింగారావు, ముద్దమళ్ళ ప్రభాకర్,కొండ్ర జగన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబైన శివాలయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని వల్లంపట్ల గ్రామములో ఉన్న శివాలయం లో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు ఆలయం ముస్తాబైనట్లు కమిటి ఆదివారం పేర్కొంది. రెండు రోజులుగా జరిగే ఉత్సవాలలో ఈ నెల26 న ఉదయం అభిషేకములు, అర్చనలు సాయంత్రం నుండి హోమము జరుగును.గండాదీప ప్రజ్వలన పండ్ల వితరణ జరుగుతుంది. సాయంత్రం నుండి గ్రామ భజన మండలి కార్యక్రమాలు నిర్వహించబడును . అర్ధరాత్రి 1200 గంటలకు లింగోద్భవ సమయంలో భక్తులచే అభిషేకములు, ప్రత్యేక దర్శనాలు ఉంటాయి.27 న శివపార్వతుల ఎదురుకోలు , ఉదయం శివపార్వతుల కళ్యాణం , మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం కలదు . సాయంత్రం శివపార్వతుల ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు . మహాశివరాత్రి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి దేవుని కృపకు పాత్రులు కాగలరని గ్రామ ఆలయ కమిటి పేర్కొంది .

## పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

కరీంనగర్,ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈమేరకు జిల్లా



కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న తెలంగాణ గిరిజనుల సంక్షేమ డిగ్రీ కళాశాల, మైనారిటీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రవేశపరీక్ష కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరీక్షా నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధికారులు లావణ్య, స్వాతి, మహేష్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి...

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని చెంజర్ల గ్రామ కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంగల్ దాస్ మహేష్ (18) అనే యువకుడు మృతి చెందినట్లు మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ ఆదివారం తెలిపారు. మానకొండూరు సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. హుజరాబాద్ మండలం సిర సపల్లి గ్రామానికి చెందిన వెంగల్ దాస్ మహేష్(18) అనే విద్యార్థి ఇంటర్ స్నేహ ఒకేషనల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం తెల్లవారుజామున ఇంటి నుండి కరీంనగర్ కు ఈవెంట్ ఉన్నాయని బైక్ పై వెళ్తుండగా మానకొండూరు మండల పరిధి చెంజర్ల గ్రామంలోని డిబిఎల్ కంపెనీ చెందిన టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి బైకును ఢీకొనడంతో కిందపడ్డాడు. కింద పడ్డ యువకుడి చెస్ట్ పైనుండి టిప్పర్ పోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనం ద్వారా కరీంనగర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా మహేష్ మృతి చెందినట్లు తెలిపారు. తన కుమారుడు మృతికి కారణమైన డి బి ఎల్ కంపెనీ టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## బైకును, ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఒకరికి తీవ్ర గాయాలు..

మానకొండూర్,ప్రభాతవార్త: మండల పరిధిలోని సదాశివ పల్లి గ్రామ బస్టాండ్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ బైక్ ను ఢీకొనడంతో కుసుమ యాదయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు మానకొండూర్ సిఐ లక్ష్మినారాయణ ఆదివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ డిపో 1 ఆర్టీసీ బస్ వరంగల్ వైపు వెళ్తుండగా, మానకొండూరు నుండి తన స్వగ్రామమైన వేములవాడకు బైక్ పై యాదయ్య వెళ్తుండగా సదాశివ పల్లి స్టేజి చౌరస్తాలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంగా నడుపుతూ బైక్ ను ఢీకొనడంతో బైక్ పై ఉన్న యాదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి స్థానికులు తరలించినట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

## వివాహ వేడుకల్లో జి.వి.ఆర్

మానకొండూర్, ప్రభాతవార్త: మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బత్తిని స్వరూప వీరస్వామి గౌడ్ కూతురు జీవన వెంకట సాయి వివాహం ఆదివారం వేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నెల్లి మురళి, పున్నం మల్లయ్య, పడాల సతీష్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, కమటం సంపత్, రామిడి చుక్కయ్య, నెల్లి శంకర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సింహ గర్జన సభకు బయలుదేరిన నాయకులు

శంకరపట్నం, ప్రభాతవార్త మండలంలోని కేశపట్నం ముత్తారం కన్నాపూర్ కొత్తగట్టు గద్దపాక



తాడికల్ వివిధ గ్రామాలకు చెందిన బి ఎస్ పి పార్టీ మండల అధ్యక్షుడు అంతడుపుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లో జరగాల్సిన సింహ గర్జన సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణ అభ్యర్థిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం సభకు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు

## ఓవైపు పెళ్లి.... మరోవైపు ఇండియా పాకిస్తాన్ మ్యాచ్..

### వేగురుపల్లి లో వివాహ వేడుకల్లో సన్నివేశం...

మానకొండూర్, ప్రభాతవార్త: ఓవైపు పెళ్లి.. మరోవైపు ఇండియా పాకిస్తాన్ క్రికెట్ లైవ్ మ్యాచ్ వీక్షణ సన్నివేశం మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామంలో ఆదివారం



జరిగింది. వేగురుపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బత్తిని స్వరూప వీరస్వామి కూతురు జీవన వెంకట సాయి వివాహ వేడుకల సందర్భంగా స్క్రీన్ పై వివాహ వేడుకలతో పాటు ఇండియా పాకిస్తాన్ జట్ల క్రికెట్ మ్యాచ్ ని లైవ్ లో కవరేజ్ చేశారు. ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ అంటే క్రీడా అభిమానులు ఎంతటి పనినైనా వదులుకొని క్రికెట్ ని చూస్తుండిపోతారు. పెళ్లికి విచ్చేసిన బంధువులు వివాహ వేడుకలతో పాటు లైవ్ లో క్రికెట్ మ్యాచ్ ను లైవ్ లో వీక్షించారు.

## వైభవంగా ఆంజనేయ శిఖర ప్రతిష్ట...

తిమ్మాపూర్, ప్రభాత వార్త : తిమ్మాపూర్ మండలంలోని పోలంపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా అత్యంత వైభవంగా నవగ్రహ దేవాలయ ఆంజనేయ శిఖర ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగినవి. మయూరగిరి పీఠాధిపతులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు నమిలకొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో మూడు రోజుల నుండి ప్రతిష్టామూర్తులకు జలాధివాసము, ధాన్యాధివాసము, పలపుష్పాదివాసము, అభిషేకములు చేసి మహా పూర్ణాహుతి నిర్వహించి, అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవాన్ని జరిపించారు.. ఈ కార్యక్రమంలో వేద పండితులు రామకృష్ణమాచార్య స్వామి, గ్రామ పురోహితులు లక్ష్మీనరసింహస్వామి, వినయ్ స్వామి, వివేక్ స్వామి, గీతాచార్యులు, ఆకాష్ స్వామి,పండితులు నిర్వహకులు గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్స్, సొసైటీ చైర్మన్, గ్రామ పెద్దలు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించి భగవంతుని యొక్క కృపాకటాక్షములకు పాత్రులై తీర్థ, అన్నప్రసాదాలను స్వీకరించారు..



# కరీంనగర్ వార్త

## ఉచిత ఆర్థోపెడిక్ మెగా బిఎండి వైద్య శిబిరానికి విశేష స్పందన

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ బిఎండి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



లభించింది. ఆర్థోపెడిక్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ (ఎంఎస్ ఆర్థో) కీళ్ల ఎముకలకు సంబంధించిన వ్యాధులు, నడుము, మెడ, కీళ్ల, మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న 250 మంది రోగులకు ఉచితంగా వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎముకల సాంద్రత పరీక్షలు (బిఎండి), బిపి, జిఆర్బిఎస్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి రోగులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఎక్కువగా కాయ కష్టం చేయడం వల్ల వారి ఎముకల్లో ఉన్న సాంద్రత తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వాటి పరీక్ష నిర్వహించటానికి దాదాపు రూ. 2500 వరకు ఖర్చు అవుతాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఉచితంగా దుర్గా మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో బిఎండి క్యాంప్ నిర్వహించడం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. దీంతో పాటు ఎక్స్ రే, షుగర్ టెస్ట్, రక్త నమూనా పరీక్షలను అవసరమైన వారికి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ జి. రాజేష్ కుమార్, దుర్గా హాస్పిటల్ మేనేజ్మెంట్ పడాల కిరణ్ గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రైవేట్ ఉపాధ్యాయుడి మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: గత 30 సంవత్సరాలుగా జమ్మికుంట ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గుండ్ల రమేష్(50) ఆదివారం సాయంత్రం క్యాన్సర్ తో మృతి చెందాడు. జమ్మికుంట పరిసర ప్రాంతాల్లోని సుపరిచితమైన వ్యక్తిగా, క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడిగా, వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత గుండ్ల రమేష్ కి చెందుతుందని, ఇటువంటి వ్యక్తి గత ఆరు నెలల నుంచి పెద్ద ప్రేగు క్యాన్సర్ తో బాధపడుతూ మరణించడం చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యాన్ని కల్పించాలని ట్రస్మా మండల అధ్యక్షుడు డాక్టర్ పుల్లూరు సంపత్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

## అంబులెన్స్‌లో ప్రసవం

గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రసవం కొరకు ఒక నిండు గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పురుటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బందే తమ ప్రతిభతో ఆమెకు సుఖ ప్రసవం చేయించిన సంఘటన తెలిసింది. గూడూరుకు చెందిన 108 అంబులెన్స్ లో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నాగమ్మ అనే గర్భిణిని ప్రసవం కొరకు వరంగల్ సికెఎం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని ధర్మారం వద్ద ఆమెకు పురుటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ కు చెందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషన్ పసునూరి శ్రీనివాస్ సాధారణ ప్రసవం చేయించాడని, పైలట్ శ్రీకాంత్ అతనికి సహకరించాడని 108 సిబ్బంది హనుమంతు తెలిపారు. ప్రసవం తర్వాత తల్లి బిడ్డలను సికెఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా అణిచివేత పై చెక్ పోస్ట్ ల తనిఖీ

### -- జోనల్ డిసిపి సలీమా

కమలాపూర్, ప్రభాత వార్త:

ఆదివారం కమలాపూర్ మండల ప్రాంతంలో జోనల్ డిసిపి సలీమా అక్రమ ఇసుక రవాణా అణిచివేత పై చెక్ పోస్ట్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఇసుక రవాణాను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి స్థాపించబడిన అంబాల, భీంపెల్లి క్రాస్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన





చెక్‌పోస్టులపై ఈ తనిఖీ చేపట్టారు. తనిఖీ సమయంలో డిసిపి సలీమా చెక్ పోస్టులను పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణాను నివారించడానికి విధానాలను సమీక్షించారు. ఇసుక మైనింగ్ కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందిన అంబాల, నెరేళ్ళ వాగు ప్రాంతాలను కూడా ఆమె పరిశీలించింది. తనిఖీ తరువాత డిసిపి సలీమా చెక్ పోస్ట్ లను బలోపేతం చేయడానికి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూసుకోవటానికి అధికారులకు సూచనలు జారీ చేశారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నివారించడానికి ఈ ప్రాంతంలో కఠినమైన అప్రమత్తత అమలు యొక్క అవసరాన్ని ఆమె వివరించి చెప్పింది. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**-- భీంపల్లిలో అక్రమ ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేత...**

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామ శివారులో అవసరమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సిఐ హరికృష్ణ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఈనెల 27 న జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఫాసిస్టు బిజెపి ని ఓడించాలని అన్నారు. సమగ్ర కుల గణన ద్వారా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషి చేస్తున్న కాంగ్రెస్ కు అండగా వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, నాయకులు మోరె గణేష్, కర్రె సతీష్ యాదవ్, పల్లెర్ల శ్రీనివాస్, సయ్యద్, పర్లపెల్లి శ్రీలత, అనిల్, శ్యాం, తీర్థాల కుమార్, జంపన్న, శ్రీకాంత్, ప్రభాస్, కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి విశ్వాసం లేదు

### -- బిఆర్ఎస్ కి అభ్యర్థి లేదు

### -- బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక చర్యల మూలంగా ప్రజలకి విశ్వాసం లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కి దేశంలోనే కాకుండా, తెలంగాణ ప్రజల్లో కూడా బలమైన ఆదరణ లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజల ఆదరణతో ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 41 శాతం ఓటు



షేర్ సాధించే అవకాశం ఉందని ప్రముఖ సర్వే ఏజెన్సీల రిపోర్ట్ విడుదల చేసిందని అన్నారు. బిఆర్ఎస్ పూర్తిగా పట్టభద్రుల విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే నేడు పోటీ చేయలేని పరిస్థితికి వచ్చిందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనతి కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత మూట గట్టుకుందన్నారు. నిరుద్యోగ భృతి నెలకు రూ. 4000 అందిస్తామని నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. పట్టభద్రులు, టీచర్స్ ఈ ఎన్నికల్లో బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోర పరాభవం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి, బంగారు రాజేంద్ర ప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, బూత్ ఇంచార్జీలు ముప్పు మహేష్, చిదురాల శ్రీనివాస్, రావుల వేణు, తిప్పబత్తిని రాజు, అంకతి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ గాడ్గే బాబా 80వ జయంతి వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో ఆదివారం సంత్ గాడ్గే బాబా 80 జయంతి వేడుకలను ఘనంగా మైలారం శ్రీరామ్, మైలారం అభిరామ్‌ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మైలారం మహేష్, గంగిపల్లి మాట్లాడుతూ సంత్ గాడ్గే మహారాజ్ లేదా గాడ్గే బాబాగా ప్రసిద్ధి చెందిన ఆయన ఒక సాధువు, సంచారి భిక్షువు, మహారాష్ట్ర అంతటా తన శిష్యుల సహాయంతో వారపు ఉత్సవాలు నిర్వహించేవారని, భారతదేశంలోని గ్రామాల కోసం ఆయన చేసిన సంస్కరణలు, దార్శనికతలు ఇప్పటికీ వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వేతర సంస్థలకు ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామస్తులు అతనికి డబ్బు ఇచ్చేవారని, ఈ డబ్బు నుండి మహారాజ్ విద్యాసంస్థలు, ధర్మశాలలు, ఆసుపత్రులు, జంతు ఆశ్రమాలను నిర్మించారని, ఆయన తన ఉపన్యాసాలను కీర్తనలు రూపంలో నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం మహేష్, గంగ్గిపెల్లి స్వామి కుమార్, మైలారం శ్రీరామ్, మైలారం అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.






## రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి..

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీ అందిద్దాం..

### కాంగ్రెస్ నేత ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా



ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలైన కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన ముఖ్య ఎన్నిక అని, నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చేపిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తే, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జివోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్సర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పనకు కాంగ్రెస్ ప్రభుత వ్ం చిత్తశుద్ధిగా ఉందని, ఇటీవల దావోస్ పర్యటనలో లక్ష డబ్బైవేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు లభిస్తున్నాయన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నేడు సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించే పట్టభద్రుల కరీంనగర్ బహిరంగ సభను పట్టభద్రులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, దేశిని కోటి, పుల్లూరి సదానందం, నేరేళ్ల మహేందర్, ఇమ్రాన్, లంకదాసరి లావణ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ సొల్యూషన్స్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో ఆదివారం సోలార్ సొల్యూషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని కోటేశ్వర రావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

**పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి ఎస్‌వై.థామస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి ఎస్‌వై.థామస్, ఎమ్మెల్సీ ఎన్నికల రామగుండం కో ఆర్డినేటర్ భూక్య వెంకటేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ యువజన కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. గోదావరి ఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డి గెలుపు కోసం క్షేత్ర స్థాయిలో ఇంటి ఇంటికి వెళ్లి పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు, పట్టభద్రులకు, నిరుద్యోగుల కోసం చేసిన కృషి గురించి క్లుప్తంగా వివరించాలని, వారి అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి వేసి భారీ మెజారిటీతో గెలిపించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి తేజస్విని, కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ , నగర అధ్యక్షుడు కె.శివ, పెరుక జ్యోతి, గౌస్ ఖాన్, అజయ్ సింగ్, గంగ మల్లేష్, అనిల్ తదితరులున్నారు.

# కార్పొరేట్లకు అనుకూలంగా... కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

**-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**

**-కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కార్మిక వర్గంపై ప్రభావం అంశంపై సెమినార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:





కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 26 వార్షిక బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్నదని, దేశ ఉత్పత్తికి కీలకమైన వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులకు నష్టం చేసే కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఉత్పత్తి శక్తులు ఐక్యంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని శ్రామిక భవన్‌లో జిల్లా సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య వక్తగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 లక్షల 65 వేల 345 కోట్ల రూపాయలతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులు పండిరచిన పంటకు కనీసం మద్దతు ధర విషయం, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించే ప్రస్తావన, వ్యవసాయ కూలీలకు కనీస వేతన నిర్ణయం, పని రోజులు పెంచడం, పట్టణ ప్రాంతాలకు విస్తరించడం తదితర అంశాలను విస్మరించారని అన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం, బొగ్గు గనులు, ఎన్టీపీసీ, రైల్వే, బ్యాంకులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మడానికి 25 వేల కోట్లు కేటాయిస్తూ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం దుర్మార్గమని అన్నారు. విద్యుత్తు, బొగ్గు గనులు తదితర మౌలిక రంగాల్లో సంస్కరణలు చేపడితేనే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. విభజన హామీల ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు ఏవి కేటాయించకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. పెరుగుతున్న తీవ్రమైన నిరుద్యోగాన్ని అరికట్టడానికి, కొత్త ఉపాధి పెంచడానికి కావాల్సిన చర్యలు ఏవి ఈ బడ్జెట్లో లేవని అన్నారు. ఈ బడ్జెట్ మూలంగా దేశ అభివృద్ధి, ప్రగతి సాధ్యం కాదని, మరింత ద్రవ్యోల్బణం పెరగడానికి తద్వారా ధరల పెరుగుదలకు తోడ్పడుతుందని, అందుకని ఈ బడ్జెట్‌ను సవరించి ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నముఖలాంటి రంగమైన వ్యవసాయం, పరిశ్రమలో ప్రత్యేక కేటాయింపులు చేసి ఆయా శ్రామిక ప్రజల అవసరాలు తీర్చే విధంగా కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, డి.కొమురయ్య, సహాయ కార్యదర్శులు జి.జ్యోతి, సీపెల్లి రవీందర్, అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు బి.గణేష్, జి.లక్ష్మారెడ్డి, ప్రవీణ్, వనజారాణి తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**-ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం**

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి**

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు ఈ నెల 27 వ తేదీన జరగబోయే మెదక్‌నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం జూలపల్లి మండలంలోని నాగులపల్లి, చీమలపేట,తేలుకుంట,పెద్దాపూర్, జూలపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క పట్టభద్రునికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని పట్టభద్రులను నాయ కులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, తాజా మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, లోక జలపతి రెడ్డి, గొట్టే ముక్కలు



రవీందర్ రెడ్డి, కందుకూరి అంజయ్య, ఆమీరి శెట్టి రాంచంద్రం, రాగాల రావి, తొంటి మధుకర్, ముతేర్ల సమ్మయ్య, గొట్టే ముక్కల హనుమంత రెడ్డి, మంద లక్ష్మణ్, బోట్ల వెంకటేష్, మంద రమేష్, పెసర స్వామి, చొప్పరి సంతోష్, వంశీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నేడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వ డానికి కలెక్టరేట్‌కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేప థ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

# పెద్దపల్లి వార్త

# ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సంత్ బాబా గాడ్గే జయంతి వేడుకలను రజక సంఘం టేలా అసోసియేషన్ గౌరవ సలహాదారులు దావనపల్లి రాజేశం ఆధ్వర్యంలో గోదావరిఖని చాకలి ఐలమ్మ సర్కిల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ హాజరై సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా అని, తను పుట్టిన ఊరుతోపాటు చుట్టూ ఉన్న సమాజంలో కూడా స్వచ్ఛత ఉన్నప్పుడే సమాజం బాగుంటుందని కార్యక్రమాలు చేపట్టాడని అన్నారు. వ్యక్తిగతంగా తాను నిరాక్షరాశుడు అయినప్పటికీ కూడా సుమారు 150 పాఠశాలలు నెలకొల్పి విద్యాభివృద్ధి కోసం పనిచేయడమే కాకుండా అనేక ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహానీయుడు అని కొనియాడారు. సమాజంలోని పేద, అట్టడుగు, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారుని అన్నారు. అతని ప్రధాన సూత్రాలు పరిశుభ్రత, సామాజిక సమానత్వం, ఆధ్యాత్మికత అని, ఆ మహానీయుని జయంతిని అధికారికంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టేల అసోసియేషన్ గౌరవ సలహాదారులు దావనపల్లి రాజేశం, అధ్యక్షులు బండి లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు వడ్లూరి దేవయ్య, ప్రధాన కార్యదర్శి రావు రమేష్, రజక సంఘం నాయకులు మామిడి కుమార్, పూసాల శీను, మామిడి మహేందర్, నగునూరి శంకర్, కొత్తపల్లి శంకర్, జంగాపల్లి శ్రీనివాస్, ఎడవల్లి మల్లయ్య, మామిడి అశోక్, ములుకుంట్ల రాజేశం, గుండ్రాతి నారాయణ, పూసాల లింగమూర్తి, కె.వెంకటేష్, డి.శంకర్, వైనాల రవి తదితరులున్నారు.

# పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించండి

**-సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డుకు ఇరు వైపుల చెత్త కుప్పలు పేరుకు పోయాయని, వాటిని తొలగించే విధంగా ఆర్జీ 1 యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ డంప్ చేసిన చెత్త కుప్పలను తొలగించడం లేదని, దీంతో భారీగా చెత్త పేరుకు పోయిందని, అదేవిధంగా చికెన్ వ్యర్థాలు చెత్త కుప్పలపై పోయడం వల్ల ఈ రోడ్డు మీదుగా వెళ్లే వాహన దారులు, ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ 1 అధికారులు స్పందించి 1వ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.



# పట్టభద్రులు నరేందర్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించండి

**ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం**

**నిరుద్యోగ నిర్మూలన కోసమే జాబ్ క్యాలెండర్**

**బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**చొప్పదండి ప్రభాతవార్త,** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా పట్టభద్రులు అధిక మెజార్టీతో ఆశీర్వదించి గెలిపించాలని బిసి సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలని లక్ష్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ను రూపొందించారని తెలిపారు నిరుద్యోగ సమస్యను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని పట్టభద్రుల సమస్యలన్నీ పరిష్కరించే సత్తా కాంగ్రెస్ సర్కారుకు ఉందని అన్నారు విజ్ఞత కలిగిన పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి చట్టసభల్లోకి నరేందర్ రెడ్డిని పంపించాలని కోరారు ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తూ బదనం చేస్తున్నాయని అన్నారు టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఏకమై లేనిపోని రద్ధాంతాలు చేస్తున్నారని ఆరోపించారు ప్రజల్లో ఆ పార్టీలకు మద్దతు లేదని రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో కనుమరుగు కావడం ఖాయమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందని అన్నారు ఇప్పటికే



సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు గత ప్రభుత్వాలు 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు రేషన్ కార్డు ప్రక్రియ నిత్య ప్రక్రియ అని తెలిపారు నరేందర్ రెడ్డిని గెలిపిస్తే ఆయన ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేసే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తారని అన్నారు 27న నిర్వహించే పోలింగ్న మొదటి ప్రార్ధన ఓటును వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానంపురం చందు జిల్లా కిసాన్ అధ్యక్షులు పురం రాజేశం పార్టీ నాయకులు ముధం తిరుపతి గౌడ్ కడారి శంకర్ ఆకుల సతీష్ మావురం రాములు గుర్రం రమేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



**చొప్పదండి ప్రభాతవార్త,** కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో పట్టభద్రులు గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టబదులకు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఆయన మాట్లా డుతూ ఆల్ఫోర్స్ విద్యా సంస్థలను నెలకొల్పి ఎందరికో నాణ్యమైన విద్యను అందిం చారని పట్ట బద్రులసమస్యలు తెలిసిన వ్యక్తిగా ఆయనను చట్టసభలకు పంపించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేశారని గుర్తు చేశారు ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఉద్యోగ నియమకాలు చేపట్టిందని అన్నారు విజ్ఞతతో ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మల్యాల, ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ గా బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ముత్యంపేటలో ఓటర్లను కలిసి అభ్యర్థించారు, నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ తో గెలిపించాలని , అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నిరుద్యోగుల కు న్యాయం జరుగుతుందని వారు ప్రచారం నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద రెడ్డి, దారంఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, నాయకులు సంత ప్రకాష్ రెడ్డి, మేక లక్ష్మణ్, ఓల్లాల మల్లేశం ,హరినాథ్ తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి స్పందన

*పాలకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలంలోని శాతపురం గుండా వెళ్లే 4ఎల్ కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లలేక ఎండిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం అటువైపు వెళుతున్న మాజీ మంత్రివర్యులతో రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్ల వచ్చేలాగా చూడాలని అధికారులను ఫోన్లో విజ్ఞప్తి చేశారు. గతంలో ఎండాకాలం కూడా చెరువులు మత్తడిపడేవని, కాంగ్రెస్ రావడంతోనే కష్టాలు తప్పవని అన్నారు. నియోజకవర్గంలో సుమారు వేయిఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్ల విడుదల చేయాలని ఎర్రబెల్లి కోరారు. రైతులు అధైర్యపడద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## రేపుజరిగే మహాచండీ యాగం విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*

ఈ నెల25(మంగళవారం)న నిర్వంహిచే మహచండీ యాగంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహకులు ఎద్దు ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బచ్చన్నపేట మండలకేంద్రం శివారు గ్రామమైన ఎద్దుగుడెం(రాంనగర్) శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా 111హోమ గుండాలతొ కూడిన మహచండీ యాగంను వైదిక నిర్వహకులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, గ్రామపురోహితుల అర్చపల్లి శ్రీకృష్ణశర్మ నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 25న భక్తులందరూ అధికసంఖ్యలో పాల్గొని మహచండీయాగం విజయవంతం చేయాలని కోరారు. యగ్నంలో పాల్గొనే దంపతులు శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం కమిటి వారిని సంప్రదించాలని కోరారు.

## సోలార్ సొల్యూషన్స్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో ఆదివారం సోలార్ సొల్యూషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని కోటేశ్వర రావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్లపై తక్షణమే గురుకుల సొసైటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యా బోధన చేస్తూ సరస్వతి నిలయాలుగా నిలవ వలసిన పాఠశాలలు భౌతిక దాడులకు నిలయంగా మారుతున్నాయని వీటి అంతటికి ప్రిన్సిపల్ డైరెక్టర్ కారణమని వారిని తక్షణమే విధుల నుండి తొల గించాలని ప్రభుత్వాన్ని కోరారు తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలనే లక్ష్యంతో సైనిక్ స్కూలుకు పంపిస్తే క్రమశిక్షణ లోపించి పిల్లలు గాడి తప్పుతున్నారని విమర్శించారు వీరిని తక్షణమే విధుల నుండి తొలగించాలని కోరారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపున కై బిజెపి శ్రేణుల ప్రచారం

మల్యాల, ప్రభాత వార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపునకై ఆదివారం మల్యాల మండలం మ ద్దు ట్ల గ్రామంలో బిజెపి శ్రేణులు ఓటర్లను ఇంటికి వెళ్లి కలిసి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, గాజులమల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి , కెల్లెటిరమేష్, బొమ్మెన పరమేశ్వర్, సంకుర్తి తిరుపతి పాల్గొన్నారు,

## ..వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన పొన్నాల శారద శంకరయ్య దంపతుల కూతురు శ్వేత వివాహము స్వామితో జరగగా మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ దీవెన దంపతులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ జవ్వాజి శేఖర్ మాజీ కోఆప్షన్ ఎండి జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కుంగిన కాజ్‌వే ...భయాందోళనలో వాహనదారులు

### - పట్టించుకోని అధికారులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై ఉన్న కాజ్‌వే కుంగింది. ప్రధాన రోడ్డుపై గత కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ కాజ్‌వే ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. అంతేగాకుండా మలకపేట రిజర్వాయర్ నుంచి లీకేజీ వాటర్ ఈ కాజ్‌వే మీదుగా నిరంతరం ప్రవహించడంతో పూర్తిగా దెబ్బతింది. దెబ్బతిన్న ఈ కాజ్‌వే మీదుగా వాహనాల రాకపోకల కారణంగా కుంగింది. దీంతో కాజ్‌వే ఎప్పుడు పూర్తిగా కూలిపోతుందోనని వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అటుగా వెళ్లే సమయంలో వాహనదారులు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. ఏదైనా భారీ వాహనం అటుగా వెళ్తే ఈ కాజ్‌వే పూర్తిగా కుంగి కూలిపోయే ప్రమాదం ఉంది. అయితే ఈ మార్గం గుండా నిత్యం ఎంతో మంది అధికారులు వెళ్తున్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదో ఒక ప్రమాదం జరిగాక స్పందించడం కాకుండా ముందుగానే అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సరస్వతి శిశుమందిర్ వేములవాడ డాక్టర్ మనోహర్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వేములవాడ పాఠశాలకి పాఠశాల అధ్యక్షులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ పాఠశాల అభివృద్ధి నిమిత్తం లక్ష రూపాయలను విరాళంగా అందించారు. వారికి పాఠశాల కమిటీ మరియు సమితి సభ్యులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా వేల మంది విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం అందిస్తూ క్రమశిక్షణ, దేశభక్తితో కూడిన అత్యుత్తమ పౌరులని సరస్వతీ శిశు మందిర్ సమాజానికి అందిస్తుందని, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన సరస్వతీ శిశు మందిర్ లో విద్యార్థులను చదివిస్తున్న తల్లిదండ్రులు అదృష్టవంతులని , పాఠశాల ప్రారంభం నుండి పాఠశాల తో తనది విడదీయరాని అనుబంధమని, మారుతున్న కాలానుగుణంగా పాఠశాలల్లో వసతులు మెరుగుపరచుకోవాల్సి ఉందని వాటి దృష్ట్యా పాఠశాలకు తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలను విరాళంగా అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి గర్శకుర్తి వెంకటేశ్వర్లు ,కోశాధికారి నెమలికొండ నరసింహా కమిటీ కార్యదర్శి మోటూరి



మధు, సహకార్యదర్శి కొక్కు గోపాల్ సభ్యులు కొమురవెల్లి సంతోష్ ,మామిడిపెల్లి కృష్ణమూర్తి , పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు ఆచార్యులు మాతాజీలు పాల్గొన్నారని సహ ప్రధానాచార్య శ్రీమతి మెరుగు శారదా మాతాజీ తెలిపారు.

## వేములవాడ పట్టణంలో రేపు శివదీక్ష సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో మండల దీక్ష స్వీకరించిన శివ స్వాములు అలాగే భక్తులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా సోమవారం 24/02/2025 రోజున ఉదయం 8 గంటలకు వేములవాడ పట్టణంలోని స్థానిక భీమేశ్వర ఆలయం నుండి మొదలుకొని పట్టణ పురవీధుల గుండా తిరిగి నటరాజ స్వామి విగ్రహం వరకు నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు చేపూరి రవీందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా శివదీక్ష స్వాములు అలాగే పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు , ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, అధ్యక్షులు చేపూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి సామ వీర రమణయ్య , కోశాధికారి రాపల్లి శ్రీధర్ సత్రం నిర్వహణ అధికారి గుంటి కనకయ్య ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## వామ్మో మిషన్ భగీరథ నీళ్లు

చందుర్తి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు ఎరుపు రంగులో వచ్చాయి, వారం రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు ఎరుపు రంగుతో రావడంతో ప్రజలు నీటిని పట్టుకోవడానికి భయపడుతున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్లు కలుషితం కాకుండా వచ్చే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఉత్సవ కమిటీ సభ్యులు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతరకు నూతన ఉత్సవ కమిటీని దేవాదాయ శాఖ ఏర్పాటు చేసింది. ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణ మండపంలో అర్చకులు కమిటీ సభ్యులకు ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆలయ గెస్ట్‌హౌస్‌లో ఈవో వినోద్ రెడ్డితో కలిసి జాతర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ తరుపున సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామంలో శ్రీ దుర్గాంబిక అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరినీ చల్లంగా చూడాలని అమ్మవారిని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు. ఆలయానికి వచ్చిన వారికి ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు.



# వేములవాడ వార్త



## రాజన్నను దర్శించుకున్న ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు మోక్షం ఎప్పుడు

### - విద్యా సంఘం రాష్ట్ర నాయకుడు పూజ్యం కార్తీక్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని 6, 7వ వార్డు అభివృద్ధికి నోచుకోలేక పోతుందని, అభివృద్ధి పనులకు మోక్షం ఎప్పుడు లభిస్తుందనని విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు పూజ్యం కార్తీక్ ప్రశ్నించారు. అధికారులకు పలు మార్లు చెప్పినప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులను అడిగినప్పటికీ కూడా బూటకపు హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. డ్రైనేజీ వాటర్ వేరే రూట్‌కు పంపాలని ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని, డ్రైనేజీ వాటర్ కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ వాటర్‌తో పంట నష్టం, వార్డుల్లోకి మురుగు నీరు రావడం, దోమలు స్వైర విహారం చేయడం, వివిధ రోగాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే అభివృద్ధి పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిమ్మపల్లి గ్రామంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## కోడుముంజ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టపన మహోత్సవంలో మంత్రి, విప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలోనీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవంలో ఏఐసీసీ కార్యదర్శి పి. విశ్వనాథన్, బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డికి అవకాశం కల్పించండి

మంథని ప్రభాతవార్త:



కరీంనగర్, ఆదిలాబాద్ మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆల్ ఫోర్స్ కళాశాలల సిబ్బంది ప్రచారం నిర్వహిం చారు. ఆదివారం మంథని పట్టణంలో మంథని కి చెందిన సువర్ణ శ్రీలత ఆధ్వర్యంలో పలువురు పట్టభద్రుల ఓటర్లను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డి కి వేయాలని వారు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న నరేందర్ రెడ్డి విజయం సాధిస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాల సమస్యల సైతం సత్వరమే పరిష్కారం అవుతాయని వారి పేర్కొన్నారు. మంథని కి చెందిన సువర్ణ శ్రీలత గత కొన్ని సంవత్సరాల నుండి ఆల్ ఫోర్స్ సంస్థలో పనిచేస్తున్నారు. గత కొద్ది రోజుల నుండి నరేందర్ రెడ్డి విజయం కోసం శ్రీలత తన శక్తి మేరకు మంథని ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించక ముందు నుండి నరేందర్ రెడ్డి గెలుపు కోసం శ్రీలత మంథని పట్టణంలోని పట్టభద్రులను స్వయంగా కలుస్తూ ఆయన గెలుపు కోసం కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత మంథని ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నారు. మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సైతం నరేందర్ రెడ్డి విజయం కోసం మాట్లాడారు. ఈనెల 27న జరిగే పోలింగ్ పట్టభద్రులందరు మొదటి ప్రధానిగా ఓటు ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి కి వేయాలని ఆమె అభ్యర్థించారు. ఆమె వెంట పలువురు ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం


చందుర్తి, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు చందుర్తి మండలం సనుగుల, జోగాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆదేశానుసారం చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ పూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మద్దతుగా సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత(1) ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని పట్టభద్రులను, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం మురళి కృష్ణ , నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ నాయకులు అమరబండ సాయి కుమార్ ఏగోళం శ్రీనివాస్, జవ్వాజి నాగరాజు, బొడిగె అనిల్, బొల్లిపల్లి చిరంజీవి, నాగం గణేష్,రాధారపు రాజు,హరీష్ దేవరాజు,వికాస్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యవర్గంలో పలువురికి చోటు

చందుర్తి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల కార్యవర్గంలో పలువురికి చోటు కల్పించినట్లు బిజెపి మండల శాఖ అధ్యక్షులు మోకిలే విజయేందర్ తెలిపారు, మండల కిషన్ మోర్చా అధ్యక్షులు గా నర్సింగపూర్ గ్రామానికి చెందిన చింతకుంట సాగర్ అలాగే కిషన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు గా చందుర్తి గ్రామానికి చెందిన లింగాల రాజన్న, కిషన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గా బండపల్లి గ్రామనికి చెందిన తీపి రెడ్డి మనోహర్ రెడ్డి ని నియమించినట్లు మొకిలే విజయేందర్ తెలిపారు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త సత్తయ్య, వెంకట్ రెడ్డి, హనుమయ్య చారి, షిరిడి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబవుతున్న శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం

రుద్రంగి ప్రభాత వార్త:



మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు ముస్తాబవుతున్నాయి. రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతరకు రుద్రంగి, చుట్టు ప్రక్క లగ్రామాలతో పాటు పొరుగునే ఉన్న జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల నుంచి భక్తులు జాతరను తిలకించేందుకు పెద్దఎత్తున తరలిరానున్నారు. అటవీ ప్రాంతం కావడంతో భక్తులకు ఇబ్బందులు పడకుండ చలువ పందిళ్లు, ఉచిత రవాణా సౌకర్యం, వృద్ధులు, పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మానాల గ్రామంలోని శంభు లింగేశ్వర ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. స్వామివారి దర్శనంకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని శంభు లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## భక్తుల సౌకర్యార్థం నీటిని విడుదల చేయాలి

### - సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని వద్ద గోదావరి నదిలో చుక్క నీరు లేదని, పూర్తిగా నది ఎండి పోయిందని, శివరాత్రి పండుగకు పుణ్య స్నానాలు చేసేందుకు వెళ్ళే భక్తులు ఇబ్బంది పడే అవకాశం ఉందని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తాత్కాలికంగా నీటిని విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కృషి చేయాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 26న శివరాత్రి పండుగ సందర్భంగా చాలా మంది భక్తులు నదిలో పుణ్యస్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న దేవాలయాల్లో పూజలు చేసి ఉప వాసం, జాగరణ చేస్తారని ఆయన పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం వారి మనోభావాలు దెబ్బతినకుండా గోదావరి నదిలోకి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# మంథని వార్త

## కాంగ్రెస్ గూటికి చేరిన సేగ్గం రాజేష్

మంథని ప్రభాతవార్త:



బిఆర్ఎస్ నాయకుడు సెగ్గం రాజేష్ శనివారం రాత్రి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరిన సెగ్గం రాజేష్ గత కొద్ది రోజుల నుండి టిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. శనివారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సేగ్గం రాజేష్ కాంగ్రెస్ లో చేరడంతో బిఆర్ఎస్ కు పెద్ద షాక్ తగిలినట్టు అయింది.

## ఇనుముల శంకరయ్యకు నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి ఇనుముల శంకరయ్య ద్వాదశ దినకర్మ లో పాల్గొనీ ఆయన చిత్రపటానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నివాళులర్పించారు. ఆదివారం పట్టణంలోని ఏడో వార్డులో ఉంటున్న మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన గాద కలిగిన కథలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు శంకరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇనుముల సతీష్ తో పాటు అను కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారు. తండ్రిని కోల్పోయి పుట్టెడు దుక్కంలో ఉన్న సతీష్ కు తనతో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ ఒద్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ కాచే, సురేష్ రెడ్డి తొ పాటు పలువురు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పరామర్శించిన మంత్రి

మంథని ప్రభాతవార్త:



మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ తండ్రి ఆనారోగ్యానికి గురి కావడంతో ఆదివారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు శ్రీకాంత్ తండ్రిని పరామర్శించారు. పట్టణంలోని మర్రివాడలో ఉంటున్న శ్రీకాంత్ నివాసానికి వెళ్ళిన మంత్రి శ్రీధర్ బాబు అతని తండ్రి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆయన అన్నారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శశి భూషణ్ కాచే, జక్కం రంజిత్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలదించడమే లక్ష్యం

### గా యత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ లక్ష్మారెడ్డి

ప్రభాతవార్త, పెగడపల్లి:
కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలందించడమే లక్ష్యంగా గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పనిచేస్తుందని బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మారెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి లో ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 58వ శాఖను బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. సమావేశంలో బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా 2000 సంవత్సరంలో యూనిట్ బ్యాంకుగా ప్రారంభించబడిన గాయత్రి బ్యాంకు వినియోగదారులకు పారదర్శక సత్వర సేవలందించాలనే ఉద్యేశంతో కృషిచేస్తుందన్నారు. తెలంగాణలోని కోఆపరేటివ్ బ్యాంకులలో మొదటి స్థానంలో నిలిచిందని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నూతన బ్రాంచిలను విస్తరిస్తున్నామని అన్నారు. బ్యాంకు సీఈఓ వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ మొబైల్ బ్యాంకింగ్, ఎఇపిఎస్, యు.పి.ఐ. ఎ.టి.ఎమ్. సర్వీసులు, ఆర్.టి.జి.ఎస్ వంటి టెక్నాలాజికల్ సేవలతో పాటుగా, నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటుచేశామని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి, వర్తక, వాణిజ్య వర్గాల ప్రజలకు, కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందిస్తు న్నామని చెబుతూ గాయత్రి నిర్బయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాదభీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ కేవలం 550/ రూపాయలకే సేవింగ్ ఖాతాను ప్రారంబిస్తామని, రైతులు, మహిళలు సేవింగ్ ఖాతాలను



ప్రారంబించి ఆర్థిక లావాదేవీలను బ్యాంకు యుపిఐ ద్వారా నిర్వహించడం చాలా సులువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ హెడ్ సామల్ల కావ్యానంద్, రీజినల్ మేనేజర్ బింగి తిరుపతి,, సహకార అధికారులు ఎమ్. సౌజన్య, ఎ.రాజిరెడ్డి, ఎ. సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి. విజయ్, జి.గంగాధర్, వి.మాధవి, ఆర్. సతీష్, ఎస్. రవి కుమార్, ఇతర సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టబద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ధర్మపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ప్రచారం నిర్వహించి పలువురు యువకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో 56 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సైతం కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, అప్పం తిరుపతి ,ఆశెట్టి శ్రీనివాస్, గాజు సాగర్,ఒజ్జల లక్ష్మణ్, సుముక్, నేదునూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు సరికాదు

గొల్లపల్లి ప్రభాతవార్త :
గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములలో ఎలాంటి ఆధారాలు లేకుండా కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వాటిని కూల్చడంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రమేయం లేదని పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వే నెం 735,544 ప్రభుత్వ భూములలో చేపట్టిన అక్రమ నిర్మాణాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే అధికారులు వాటిని కూల్చివేశారని కానీ కొంతమంది ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు కూల్చివేశారని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ నిర్మాణాలను కూల్చడానికి ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదన్నారు వారిపై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ప్రభుత్వ విప్ పైన నిరాధార ఆరోపణ చేస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయడం జరుగుతుందని పార్టీ నాయకులను హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై దళారులు డబ్బులు తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారని అధికార పార్టీ నాయకులపై ఆరోపణలు చేశారని అక్రమ నిర్మాణదారులు ఎవరికైనా డబ్బులు చెల్లించి ఉంటే వారిని నిలదీసేవారు కదా అని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని అలాంటి వారి పైన నిరాధార ఆరోపణలు



మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురాపతి రాజిరెడ్డి, సత్యనారాయణ గౌడ్, అరవింద్ గౌడ్, లింగన్న, లక్ష్మణ్, గంగాధర్, దిలీప్, విజయ్, వెంకటేష్ గౌడ్, గౌతమ్, మహేష్, వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా అందుబాటులోఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్లో సాగు విస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమగుతుందని ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని, ఈ యాసంగి 01.10.2024 నుండి 23.02.2025 వరకు 33,201 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగింది. సరఫరా కోసం అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, జిల్లా కో ఆపరేటీవ్ మార్కెట్కింగ్ సొసైటీ, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో అమ్మకాలు పూర్తవగా, మండలాల వారీగా జిల్లాలోయూరియా నిల్వలు మొత్తంగా 2450 మెట్రిక్ యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా వాడకం ఎక్కువైతే అగ్గితీగెలు సోకె ప్రమాదం ఉందని, యూరియా జాగ్రత్తగా వాడాలని సూచించారు.



# ధర్మపురి వార్త

## జిడబ్ల్యుఏసి రాష్ట్ర అధ్యక్షులుగా గొల్లపల్లి సత్యం గౌడ్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుళ్ళకోట కు చెందిన గొల్లపల్లి సత్యం గౌడ్ తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులుగా నియమితు లయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, (జిడబ్ల్యుఏసి) గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆశయ సాధనలో బలమైన అడుగులు వేస్తూ, జి డబ్లూఏసి సేవలు విస్తృత పరుస్తామని, గల్ఫ్ సోదరుల సమస్యలు పరిష్కరించే దిశగా సంక్షేమమే ధ్యేయంగా ప్రయత్నం చేస్తానని నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ధోనికేని కృష్ణ కు ధన్య వాదములు తెలుపుతున్నామని, ఈ సందర్భంగా పేర్కొన్నారు, కాగా గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా గొల్లపల్లి సత్యం గౌడ్ నియామకం అయినందుకు వారికి, అభిమానులు, కుల బాంధవుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి,

## అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రహించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బహుజన వర్గాలు గ్రహించాలని మాజీ సర్పంచ్ శీలారపు లక్ష్మణ్ అన్నారు. ఆలిండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి గ్రామంలో ఆదివవారం అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శీలారపు లక్ష్మణ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని గ్రామ గ్రామాన జన చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య, రామగిరి రమేష్, మోహన్, పులిపాక సందీప్, కాసిపేట శ్రీనివాస్, సదన్న, శ్రీనివాస్, ఇస్లావత్ రాజేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రభాత వార్త ఎలిగేడు:
1986-87 జెడ్ పి హెచ్ ఎస్ ఎలిగేడు పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 24 సోమవారం ది లాంపు రిసోర్స్ రేకుర్తి నందు నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థి గర్రపల్లి సురేందర్ తెలిపారు 38 సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించే సమ్మేళనానికి 86 87 పదవ తరగతి బ్యాచ్ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# గురుకులాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## - మంథని గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి నిద్ర

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





మంథని ప్రభాతవార్త:
గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు పూర్తిస్థాయిలో గురుకుల పాఠశాలలను సద్విని చేసుకోవాలని అదేవిధంగా గురుకులాల్లో మంజూరైన పనులను వేగవంతంగా అధికారులు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు . మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో శనివారం రాత్రి చేసిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. పాఠశాల, కళాశాల గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ (ముఖాముఖి) ఇంటరాక్ట్ అయ్యారు. గురుకులంలో అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం గురించి, విద్యార్థుల విజయం కోసం తయారు చేసినటువంటి పరీక్ష ప్రణాళిక విధానాన్ని తెలుసుకొని, విద్యార్థులకు పరీక్షలకు అనుకూలంగా తయారు చేసినటువంటి ప్రణాళి కను పరిశీలించి, పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనిం చాలని, ఒకే రోజు అద్భుత ఫలితాలు సాధించడం కుదరదని, నిరంతర శ్రమ తోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో మరమ్మత్తు పనుల మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆనంతరం పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేసి విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ తూ. చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను. ఆదేశించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారో లేదో తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చిన వివిధ పేషంట్లతో మాట్లాడారు వారి సమస్యలు, వారికి అందుతున్న చికిత్స పై ఆరా తీశారు. వైద్యులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మంథని గురుకులం ప్రిన్సిపాల్ వి. శ్రీనాథ్ తో పాటు ఉపాధ్యాయులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి

**- ఏఐసిసి కార్యదర్శి విశ్వ నాథన్**

**- వేములవాడ అర్బన్ మండల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం**

**- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





రాష్ట్రంలో గత 15 నెలలుగా మనం చేసిన అభివృద్ధి పనులు చూసి పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ గెలిపించాలనీ ,ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత తీసుకొని మండలంలో ఉన్న ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేయించే బాధ్యత తీసుకోవాలని ఏఐసిసి కార్యదర్శి విశ్వ నాథన్ అన్నారువేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యకర్తల సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ఉదాసీనంగా తీసుకో వద్దనీ ఒకసారి ఓటరు కాంగ్రెస్ ను కాదని ఓటు వేరే పార్టీకి వేస్తే ఆది మీకు రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది వస్తదనీ ఇది స్థానిక సంస్థల ఎన్నికల కొరకు రిహార్సల్ అనుకోవాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన చేసి చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంటే బీసీల్లో ముస్లింలు బిజెపి ఆరోపణలు చేస్తుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు ఎంతో సేవ చేస్తున్నారనీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిఎస్సీ జరిగిందనీ మళ్ళీ గత పదేళ్లగా డిఎస్సీ వేయలేదనీ,మళ్ళీ కాంగ్రెస్ వచ్చాక డిఎస్సీ వేశామనీ అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలనీ ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందనీ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకువచ్చామని,గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిందనీ,ఎమ్మెల్సీ ఎన్నికలలో ఒక ఓటు కూడా మిస్ కావొద్ద నీ ఆ బాధ్యత స్థానిక నాయకత్వం తీసుకోవాలని అన్నారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారనీ పట్టబద్రులంతా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి విశ్వ నాథన్, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కత్తెరశాల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే విజయరమణరావు

ఓదెల ప్రభాతవార్త:
ఓదెల మండలం కనగర్తి గ్రామంలో శ్రీ కత్తెరసాల మల్లన్న స్వామి ఆలయంలో స్వామివారి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింత కుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించినారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ శ్రీ కత్తెరసాల మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజ అందరికీ ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలం దరు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని స్వామి వారిని కోరినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండెటి ఐలయ్య యాదవ్ నాయకులు చొప్పరి రాజయ్య గ్నుటి సదయ్యా కందుల సదాశివ్ కస్సి రెడ్డి మహేందర్రెడ్డి వివిధ గ్రామాల నాయకులు మరియు యాదవ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో మహిళా కాంగ్రెస్ ముందు ఉండాలి

**-మహిళా కాంగ్రెస్ పటిష్టతే ధ్యేయంగా ముందుకు సాగాలి**

**-ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





క్షేత్ర స్థాయిలో మహిళా కాంగ్రెస్ పటిష్టతే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ కు విచ్చేసిన ఆమె గాంధీ భవన్ లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకత్వం ఆమెకు ఘనంగా స్వాగతం పలకగా, జగిత్యాల మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆల్కా లంబ తో పాటు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు లను శాలువతో సత్కరించి, మెమంటో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం నమోదులో మహిళా కాంగ్రెస్ దేశంలోనే తెలంగాణా ముందు వరుసలో నిలవడం అభినందనీయం అన్నారు. క్షేత్ర స్థాయిలో సభ్యత్వం నమోదును పెంచి మహిళా కాంగ్రెస్ బలోపేతం కు కృషి చెయ్యాలన్నారు. మహిళా అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలని సూచించారు. మహిళల సంక్షేమం కోసం తెలంగాణా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, పథకాలను గడప గడప తీసుకెళ్లి మహిళలకు వివరించి చేరువ చెయ్యాలన్నరు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మారు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం మహిళా కాంగ్రెస్ కీలకపత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గారు సభ్యత్వం పొందిన మహిళా సభ్యులకు భీమా సౌకర్యం కల్పించాలని కోరగా, ఆల్కా లంబ సానుకూలంగా స్పందించినట్టు విజయలక్ష్మి తెలిపారు.

# జువ్వాడిని కలిసిన మానవహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమైన సయ్యద్ ముఖ్బాల్ హుస్సేన్ కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ను ఆదివారం పట్టణంలోని జువ్వాడి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు హుస్సేన్ ను శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎండి షరీఫ్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ముఖిమ్ జబ్బర్, రాజేందర్, అనిల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.